# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

ఆదివారం 16, మార్చి 2025 — 16 పేజీలు




## విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలి




కలెక్టర్ పమేలా సత్పతి

16లో..

# పోలీస్ బాస్ ఆదేశాలు బేఖాతర్



2 లో..

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:** జిల్లా పోలీసు శాఖలోని మోటార్ ట్రాన్స్పోర్ట్ విభాగంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ల పెత్తనం కొనసాగుతుంది. మరి అవినీతి వసూళ్లకు అయిన వారిని అందలంకిస్తూ జిల్లా పోలీస్ బాస్ లను తప్పుదోవ పట్టించిన వైనం కరీంనగర్ కమిషనరేట్ కేంద్రంతో పాటు సిరిసిల్ల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్ లో చోటు చేసుకుంది. అవసరమైనంత దండుకోవడానికి దండిగా అవకాశాలు ఉన్న పోలీస్ ట్రాన్స్పోర్ట్ విభాగంలో అవినీతి రాజ్యమేలుతున్న రిజర్వ్ ఇన్స్పెక్టర్ల మాటలు నమ్మి పోలీస్ బాస్ లు చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడంతో అక్రమార్జనకు తెరలేపారు. మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతున్న అవినీతి వ్యవహారం ఇద్దరు జిల్లా పోలీస్ బాస్ లు చర్య తీసుకున్న కానిస్టేబుల్ బేఖాతరు చేయడం వెనక రిజర్వ్ ఇన్స్పెక్టర్ల ప్రమేయం ఉందని విమర్శలు వినిపిస్తున్నాయి. నాలుగు నెలలుగా రెండు జిల్లాల్లో అవినీతికి తెరలేపిన రిజర్వ్ ఇన్స్పెక్టర్ల వైనంపై ప్రత్యేక కథనం.....

### అందినకాడికి దండుకోవడమే:

ప్రతి జిల్లా పోలీస్ శాఖలో మోటార్ ట్రాన్స్పోర్ట్ విభాగం ప్రత్యేకంగా ఉంటుంది. దీనికి రిజర్వ్ ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి బాధ్యత వ్యవహరిస్తాడు. పోలీస్ శాఖకు సంబంధించిన వాహనాలు సిబ్బందికి కేటాయించడం, అధికారుల వాహనాలు మార్చడం, ఇంధన సరఫరా, మరమ్మత్తులు పోలీస్ శాఖ లోని ట్రాన్స్పోర్ట్ విభాగమే చూసుకుంటుంది. సిబ్బందికి కేటాయించిన వాహనాలు వాటికి ఇంధనం కు సంబంధించి టోకెన్లు ఇవ్వడం, పరిమితికి మించి ఇంధనం వాడినట్లు ప్రభుత్వానికి బిల్లులు పెట్టి కేటాయింపులు జరిగేలా చూసుకోవడం అన్ని ట్రాన్స్పోర్ట్ విభాగమే చూసుకుంటుంది. గతంలో పోలీస్ శాఖకు ప్రత్యేకంగా ఇంధన సరఫరా కోసం పెట్రోల్ పంపు ఉండేది. గత ప్రభుత్వ హాయంలో పెట్రోల్ పంపులు ఎత్తివేసి ప్రైవేటు ఆపరేటర్ల దగ్గర కొనుగోలు చేయడం ప్రారంభించారు. దీనిని అవకాశం గా చేసుకున్న ట్రాన్స్పోర్ట్ విభాగం అధికారులు ప్రైవేట్ వ్యక్తుల పెట్రోల్ పంపులతో మాట్లాడుకుని అందిన కాడికి దండుకుంటున్నారు. సిబ్బందికి అధికారులకు టోకెన్లు జారీ చేయడం పరిమితికి మించి పంపి యజమానుల దగ్గర బిల్లులు తీసుకొని వారికి చెల్లించేలా ఏర్పాటు చేసి తిరిగి వారి దగ్గర నుండి కమిషన్ తీసుకోవడం జరుగుతుంది. టోకెన్ల జారీ బిల్లులు తీసుకురావడం లాంటి పనుల కోసం ప్రత్యేకంగా కానిస్టేబుల్ స్థాయి సిబ్బందిని తమకు అనుకూలంగా ఉండే వారిని నియమించుకొని కమిషనరేట్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ అవినీతికి తెరలేపాడు.




హెడ్ క్వార్టర్ కేంద్రంగా రిజర్వ్ ఇన్ స్పెక్టర్ల పెత్తనం

ఉన్నతాధికారులకు తెలియకుండా అయినవారికి అందలం

---

డీలిమిటేషన్ పై నిర్ణయమే జరగలేదు

కేసీఆర్ ఇట్లనే చేస్తే ప్రజలు గద్దె దించారు.

6 గ్యారంటీలపైన, ప్రజా సమస్యలపై చర్చించే దమ్ముందా?

హైదరాబాద్ డ్రగ్స్ కు అడ్డాగా మారినా చర్యలేవి?

కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటే

బిజేపీని దెబ్బతీసేందుకు కుట్ర

కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్



## ఇంకెన్నాళ్లీ డైవర్షన్ పాలిటిక్స్?

**కరీంనగర్,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రానికి నిధులు ఇవ్వడం లేదని కేంద్రాన్ని బదనాం చేయడమంటే సూర్యుడిపై ఉమ్మేసినట్లేనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. డీలిమిటేషన్ పై కేంద్రం గైడ్ లైన్స్ రూపొందించలేదన్నారు. ఇంకా ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదని చెప్పారు. నిర్ణయమే తీసుకోనప్పుడు దక్షిణాదికి అన్యాయం చేస్తున్నారని ఆరోపించడం హాస్యాస్పదమన్నారు. తమిళనాడులో డీఎంకే, కర్నాటక, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. ప్రజలు అసహ్యించుకుంటున్నారని చెప్పారు. అందుకే లేని సమస్యలను సృష్టించి కేంద్రాన్ని బదనాం చేయాలని చూస్తున్నాయని మండిపడ్డారు.

16లో..



2 లో..

## కన్నుల పండగగా శ్రీ ఉగ్ర నృసింహుడి తెప్పోత్సవం

### బ్రహ్మ పుష్కరిణి (కోనేరు)లో భక్తుల సందడి

**ధర్మపురి ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం శ్రీ ఉగ్ర లక్ష్మీ నరసింహస్వామి తెప్పోత్సవ, డోలోత్సవ కార్యక్రమాలను శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు వివిధ ప్రాంతాల నుండి క్షేత్రానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. గోదావరి స్నానాలు ఆచరించిన అనంతరం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంతో పాటు అనుబంధ ఆలయాలను దర్శించుకున్నారు. దేవాలయంలోని అన్ని ఆలయాల్లో అర్చకులు వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# పోలీస్ బాస్ ఆదేశాలు బేఖాతర్

మొదటి పేజి తరువాయి..

**అవినీతి కోసం హద్దులు దాటి:**

రిజర్వ్ ఇన్స్పెక్టర్ల అవినీతికి హద్దులు లేకుండా పోయింది. 317 జివో లో వెళ్లిన సిరిసిల్ల జిల్లాకు చెందిన ఒక కానిస్టేబుల్ ప్రత్యేకంగా ఇక్కడికి పిలిపించుకొని వసూళ్ల పర్వానికి దిగాడు. నిబంధనలు అడ్డు రాకుండా ఆ కానిస్టేబుల్ ను ముందుగా సి పి టి సి కి బదిలీ చేయించి అక్కడి నుండి కమిషనరేట్ కు పిలిపించారు. అక్కడినుండి వసూళ్లపర్వానికి తెరలేపారు. అయితే సిబ్బంది కొరత మూలంగా సిరిసిల్ల పోలీస్ శాఖ కానిస్టేబుల్ ను వెనక్కి పిలవలేదు. కొద్దిరోజుల క్రితం నూతన కానిస్టేబుళ్ల విధులు ప్రారంభం కావడంతో డిపుటేషన్ లు రద్దు చేసి సిబ్బందిని సొంత జిల్లాలకు పంపారు. అవినీతికి అలవాటు పడిన అధికారులు సదరు కానిస్టేబుల్ ను మాత్రం పంపలేదు. పైగా ఇక్కడే కొనసాగాలని ఉన్నతాధికారి చేత సిఫారసు చేయించారు.

**పోలీస్ బాస్ ల ఆదేశాలు బేఖాతరు:**

సదరు కానిస్టేబుల్ ను వెనక్కి పంపాలని సిరిసిల్ల జిల్లా ఎస్పీ ఆదేశించినప్పటికి రిజర్వ్ ఇన్స్పెక్టర్ విధుల నుండి రిలీవ్ చేయలేదు. కమిషనరేట్ నుండి రాని ఆ కానిస్టేబుల్ కు జీతభత్యాలు ఆపివేయాలని సిరిసిల్ల ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. నాలుగు నెలలుగా జీతభత్యాలు ఆపేసిన కానిస్టేబుల్ కమిషనరేట్ నుండి రిలీవ్ కాకపోగా ఇక్కడే కొనసాగుతున్నాడు. సమయానికి రాని జీతాలతో ప్రభుత్వ ఉద్యోగులు సతమత మవుతున్న తరుణంలో అసలు జీతమే రాకుండా కొనసాగుతున్న కానిస్టేబుల్ వ్యవహారం ఎవరికివంతు చిక్కకుండా వుంది. జీతం రాకున్నా పనిచేస్తున్న కానిస్టేబుల్ కు రిజర్వ్ ఇనస్పెక్టర్ అండ దండలు దండిగా ఉన్నందువల్ల ఇద్దరు జిల్లా పోలీస్ బాస్ లా ఆదేశాలు అమలుకు నోచుకోలేదు అని విమర్శలు వినిపిస్తున్నాయి. మరి రిజర్వ్ ఇన్స్పెక్టర్ అవినీతి లో ఉన్నతాధికారుల వాట ఉన్నందువల్ల అతని ఆటలు కొనసాగుతున్నాయన్న విమర్శలు లేకపోలేదు. కొత్తగా వచ్చిన రెండు జిల్లాల పోలీస్ బాస్ లు రిజర్వ్ ఇన్స్పెక్టర్ లా పెత్తనంపై దృష్టి సారిస్తారా...లేక వదిలేస్తారా ..వేచి చూడాల్సిందే.

## శివ కళ్యాణానికి ముస్తాబయిన రాజన్న ఆలయం..

నేటి నుండి 20 వరకు ఉత్సవాలు..

17 న కల్యాణం..





**వేములవాడ ప్రభాతవార్త:**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శివ కళ్యాణానికి ముస్తాబయింది. ఆలయం ముందు యాగశాల సిద్ధమయింది. నేటి నుండి 20 వరకు జరిగే ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. 3 రోజులపాటు డోలోత్సవాలు నిర్వహిస్తారు. 17వ తేదీ సోమవారం రాజన్న లగ్గం జరుగుతుంది. కళ్యాణానికి లక్ష మంది భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉంది. 19వ తేదీ బుధవారం స్వామివారి రథోత్సవం జరుపుతారు. శివ కళ్యాణ ఉత్సవాలు జరిగే ఐదు రోజులు ఆలయంలో నిత్య కళ్యాణం, లింగార్చన, సత్యనారాయణ స్వామి వ్రతంలు, అభిషేకములు, అన్న పూజలను నిలిపివేశారు. శివ కళ్యాణానికి ఒకరోజు ముందు ఆదివారం రాత్రి 11 గంటల వరకు కోడె మొక్కలకు అనుమతిస్తారు.

**శివ కళ్యాణానికి ప్రత్యేకత..**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో జరిగే శివ కళ్యాణం కు ప్రత్యేకత ఉంది. దేశంలోని అన్ని శైవ క్షేత్రాలలో మహాశివరాత్రి రోజున శివుడి కళ్యాణం జరుపుతారు. వేములవాడ రాజన్న ఆలయంలో మాత్రం మహాశివరాత్రి తర్వాత శివుని కళ్యాణి నిర్వహించడం అనాదిగా వస్తున్న అనవాయతీ ఉంది. ఆలయంలో వైదిక స్మార్త ఆగమనాన్ని అనుసరించి పూజలు చేస్తుంటారు. మహాశివరాత్రి రోజున శివుడి పుట్టినరోజుగా భావించడంతో ఆరోజు కళ్యాణం నిర్వహించరు. శివరాత్రి తరువాత కామ దహనం అనంతరం శివ కళ్యాణ వేడుకలను నిర్వహిస్తారు. ఆదిదేవుడైన శివుడు తపస్సులో ఉంటే సృష్టి జరగదన్న భావనతో దేవతలు ఆయనకు కోరికలు కలగాలని మన్మధ బాణం సంధిస్తారు. శివుడి ఆగ్రహంతో మన్మధుడు భస్మం అవుతాడు. మన్మధ బాణం కోరికలతో శివుడు పార్వతిని పెళ్లి చేసుకుంటాడని శివపురాణంలో ఉన్నట్లుగా అర్చకులు చెబుతున్నారు. కథను అనుసరించే రాజన్న ఆలయంలో శివ కళ్యాణ వేడుకలు జరుగుతాయని ఆలయ అర్చకులు పేర్కొంటున్నారు.

# ఇంకెన్నాళ్లీ డైవర్షన్ పాలిటిక్స్?



మొదటి పేజి తరువాయి..

అసెంబ్లీలో మాజీమంత్రి జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ నిర్ణయం కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాలో భాగమేనన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడంతో ఆ రెండు పార్టీలకు దిక్కుతోచడం లేదన్నారు. అందుకే అసెంబ్లీలో సస్పెన్షన్ పేరుతో బీఆర్ఎస్ కు మరో ఆయుధాన్ని కాంగ్రెస్ అందించిందన్నారు. బీఆర్ఎస్ పార్టీని జాకీ పెట్టినా లేపినా ప్రజలు నమ్మడం లేదనే విషయాన్ని కాంగ్రెస్ గుర్తుంచుకోవాలన్నారు. శనివారం కరీంనగర్ లో మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు తదితరులతో కలిసి వివిధ కార్యక్రమాల్లో పాల్గొని మీడియాతో బండి సంజయ్ మాట్లాడారు... కాంగ్రెస్, బీఆర్ఎస్, డీఎంకే పార్టీల తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

రాజాసింగ్ వ్యాఖ్యలను నేను వినలేదు... బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్యే రహస్య భేటీలు జరుగుతున్నాయి. రెండు పార్టీలు ఒక్కటే. ఆ రెండు కలిసి బీజేపీని బదనాం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఏమిచ్చిందో ముందు సమాధానం చెప్పమనండి. రైతులకు భరోసా నిధులివ్వడం లేదు. రుణమాఫీని పూర్తిగా అమలు చేయరైతిరి. ఉద్యోగులకు డీఏలు ఇయ్యలేదు. రిటైర్డ్ మెంట్ బెన్ పిట్స్, మెడికల్ బిల్స్ ఇవ్వడం లేదు. నిరుద్యోగులకు భృతి ఇవ్వడం లేదు. వృద్దులకు రూ.4 వేల పెన్షన్ ఎందుకు ఇవ్వడం లేదు. మహిళలకు తులం బంగారం, నెలకు రూ.2500ల ఊసే లేదు. చేసిన పనులకు సంబందించి కాంట్రాక్టర్లకు బిల్స్ ఇవ్వడం లేదు. మాజీ సర్పంచులకు పెండింగ్ బిల్స్ ఊసే లేదు. కాలేజీలకు ఫీజు రీయంబర్స్ మెంట్ ఇవ్వడం లేదు... అసలు మీరు ప్రజలకు చేస్తోందేమిటి? పదేపదే కేంద్రంపై ఏడవడం తప్ప కాంగ్రెస్ సాధించిందేమిటి? స్మార్ట్ సిటీ నిధులను కేంద్రం మంజూరు చేస్తే రాష్ట్ర వాటా ఇవ్వడం లేదు. కేంద్రం వివిధ పథకాలకు నిధులిస్తే మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వడం లేదు...ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. కేసీఆర్ ప్రభుత్వాన్ని దించేశారు. మళ్లీ కాంగ్రెస్ అదే పాట పాడుతోందన్నారు..

6 గ్యారంటీలపై చర్చను దారి మళ్లించడానికి, పాలనపై దారి మళ్లించడానికి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. కాంగ్రెస్ కు దమ్ముంటే 6 గ్యారంటీలపై అఖిలపక్షం నిర్వహించాలి. అసెంబ్లీలో ఆ హామీలపై చర్చించాలి. పంటలకు నీళ్లందక 10 లక్షల ఎకరాల పంట ఎండిపోతుంటే పట్టించుకోవడం లేదు. నీళ్లుండి కూడా సరైన ప్రణాళిక లేక రైతులు అల్లాడుతుంటే ప్రభుత్వం వద్ద ప్రణాళిక ఏమిటి? ఇది కూడా కేంద్రానిదే తప్పని బదనాం చేయాలనుకుంటుందా? ఈ విషయాలపై చర్చించకుండా కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి డ్రామాలాడుతున్నయ్. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడంతో తట్టుకోలేక దెబ్బతీయడానికి ఈ రెండు పార్టీలు కలిసి ఎత్తుగడలు వేస్తున్నాయన్నారు. హైదరాబాద్ సహా తెలంగాణ డ్రగ్స్ కు అడ్డాగా మారాయ్యి., వాటిపై చర్యల్లేవు. కానీ మిస్ వరల్డ్, తబ్లిగీ జమాతే సంస్థల సమావేశాల పేరుతో వందల కోట్లు ఖర్చు పెడుతున్నారు. ఇవి చేస్తే హైదరాబాద్ బ్రాండ్ పెరుగుతుందా? డ్రగ్స్ తో పిల్లలు అల్లాడుతున్నారు. చిన్న పిల్లలతో డ్రగ్స్ దందా చేయిస్తుంటే ఏం చేస్తున్నారు. డ్రగ్స్ కేసుపై కనీసం విచారణ లేదు. ఫోన్ ట్యాపింగ్ లో కేసీఆర్ పాత్ర ఉందని తెలిసినా ఎందుకు అరెస్ట్ చేయలేదని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ ప్రధాన నిందితుడు రేవంత్ రెడ్డి హయాంలోనే దర్జాగా విదేశాలకు వెళ్లిపోతే..ఎందుకు అడ్డుకోలేదు. కాంగ్రెస్ పారిపోయేలా చేస్తుంటే... మమ్ముల్ని పట్టుకుని రమ్మంటే ఎట్లా? మీకు దమ్ముంటే డ్రగ్స్, ఫోన్ ట్యాపింగ్ కేసులను సీబీఐకి అప్పగించండన్నారు. లిక్కర్ కేసులో కేసీఆర్ బిడ్డను ఎట్లా అరెస్ట్ చేశామో లోకమంతా చూసింది. ఈ కేసుల్లో కూడా ఎవరి పాత్ర ఉంటే వాళ్లపై ఏ విధంగా చర్యలు తీసుకుంటామో మీరే చూస్తారు. అదేమీ చేయకుండా అన్ని కేసుల్లో కేసీఆర్ కుటుంబానికి ప్రమేయం ఉందని తెలిసినా కనీసం ఒక్క నోటీసు కూడా ఇవ్వకుండా కాంప్రమైజ్ పాలిటిక్స్ చేస్తున్నరన్నారు. నిరంతరం అబద్దాలతో ఒకవైపు కేంద్రాన్ని బదనాం చేస్తూ, ఇంకోవైపు హైదరాబాద్ సెంట్రల్ వర్శిటీ వద్దనున్న వందలాది ఎకరాల ప్రభుత్వ భూములను అమ్ముతూ దోచుకోవాలని చూస్తున్నారనీ తెలిపారు. ప్రజలంతా గమనిస్తున్నారు, తగిన గుణ పాఠం చెప్పే రోజులు త్వరలోనే రాబోతున్నయన్నారు.

# కన్నుల పండగగా శ్రీ ఉగ్ర నృసింహుడి తెప్పోత్సవం



మొదటి పేజి తరువాయి..

సాయంత్రం వేళలో శ్రీ ఉగ్ర నరసింహస్వామి ఉత్సవమూర్తులను పల్లకిపై ఆశీనులను చేసి పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం దేవాలయం నుండి మంగళ వాయిద్యాలతో దేవాలయం నుండి బ్రహ్మ పుష్కరిణి ( కోనేరు) వరకు ఊరేగింపుగా తీసుకువచ్చారు. తదుపరి తెప్పోత్సవంలో భాగంగా స్వామివారు కోనేరులో ఐదు ప్రదక్షి ణలు చేయగా అంతకుముందే కోనేరులోకి వేలాదిమంది భక్తులు స్వామివారి కోసం వేచి ఉండగా కోనేరంతా భక్తులతో నిండిపోయింది .



కోనేరులో స్వామివారి వెంట భక్తులు ప్రదక్షణ చేస్తూ, బుకా గులాలు చల్లుతూ స్వామివారిని దర్శించుకోగా, కోనేరంతా భక్తులతో నిండిపోయింది . అలాగే డోలోత్సవంలో భాగంగా స్వామివారిని కోనేరులో గల మంటపం పైకి తీసుకువెళ్లి మంటపంలో ఏర్పాటు చేసిన ఊయలపై అశీనులను చేశారు. అర్చకులు మరోసారి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు క్యూలైన్ల ద్వారా మంటపం పైన ఉన్న స్వామివారిని మరోసారి దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం నుండి రాత్రి వరకు భక్తులు స్వామివారి సన్నిధిలో గడిపగా, కార్యక్రమం చివరలో స్వామివారి



ఉత్సవమూర్తులను ఊరేగింపుగా కోనేరు నుండి ఆలయానికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, వివిధ పార్టీల నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కుటుంబ కలహాల నేపథ్యంలో భర్తపై పెట్రోల్ పోసి నిప్పంటించిన భార్య

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:
జగిత్యాల మండలం రూరల్ గ్రామం పొలాస కు చెందిన పదాల కమలాకర్ తండ్రి రాజు 60 సంవత్సరాలు పొలాస గ్రామంలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు ఇతడు గతంలో రెండు పెళ్లిళ్ల చేసుకుని ముగ్గురు కొడుకులు ఇద్దరూ కూతుర్ల కలరు కొద్దిరోజుల క్రితం పదాల కమలాకర్ మూడో పెళ్లి చేసుకుని పొలాస గ్రామంలో తన ఇంటిలో ఉండగా మొదటి భార్య పదాలా జమున వారి ఇద్దరు కుమారులు పదాల చిరంజీవి పదాల రంజిత్ కూతురు శిరీష అల్లుడు శోభన్ శనివారం రోజున ఉదయం పూట పొలాస గ్రామంలో తను నివాసం ఉంటున్న పాత ఇంటికి వెళ్లి పదాల కమలాకర్ తో గొడవపడి భార్య అతని ఇద్దరు కుమారులు కుమార్తె అల్లుడు ఐదుగురు కత్తితో దాడి చేసి పెట్రోల్ పోసి నిప్పు అంటించి హత్యాయత్నం చేశారు అతని తమ్ముడు పదాల రవి 46 సంవత్సరాలు సమాచారం అందించడంతో రూరల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు తీవ్ర గాయాల పాలైన కమలాకర్ ను జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించడం జరిగిందిదాడికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

# గ్రూప్ 2 ఫలితాల్లో సత్తా చాటిన బీర్‌పూర్ యువకుడు

-ఇప్పటివరకు నాలుగు ఉద్యోగాలు
-మళ్లీ గ్రూప్ 2 లో ర్యాంక్
-యువతకు మార్గదర్శకంగా నిలుస్తున్న రాజశేఖర్



బీర్‌పూర్ ప్రభాతవార్త:
జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల కేంద్రాని చెందిన బీర్నేని రాజశేఖర్ ఇటీవల విడుదలైన గ్రూప్ 2 ఫలితాల్లో 287 ర్యాంక్ మరియు గతంలో గ్రూప్ 3 ఫలితాల్లో 86వ ర్యాంకు సాధించి ప్రతిభ చాటారు. రాజశేఖర్ నిరుపేద కుటుంబంలో జన్మించి వ్యవసాయంపై జీవన ఉపాధి పొందుతూ కష్టపడి చదువుతూ ఇప్పటివరకు నాలుగు ఉద్యోగాలు సాధించారు. గతం లో గ్రూప్ 3 ఫలితాల్లో 86 వర్యాంకు సాధించి ఆర్మూర్ డిగ్రీ కళాశాల లో జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్నడు.రాజశేకర్ గతం లో రైల్వే లో ఉద్యోగం ,ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఉద్యోగాలు సాధించి వాటిని వదిలిపెట్టి ప్రస్తుతానికి జూనియర్ అసిస్టెంట్‌గా పనిచే స్తున్నారు. జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తునే మరింత ఉన్నతమైన జాబ్ సాధించడానికి గ్రూప్2 ఎగ్జామ్ ద్వారా ప్రయత్నించగా ఇటీవల వెలువడిన ఫలితాల్లో 287 ర్యాంకు రావడం గమనార్హం.వ్యవసాయ కుటుంబం లో పుట్టి ఉన్నత ఉద్యోగాలు సాదించిన రాజశేఖర్ తల్లి తండ్రులు చెంద్రయ్య రాజవ్వ వ్యవసాయం చేసి రాజశేఖర్ ను ఉన్నత చదువులు చదివించినారు. పేద కుటుంబం నుంచి వచ్చి కష్టపడి చదువుకుంటూ మంచి ఉన్నత ఉద్యోగాలు సాధించడం కృషితో నాస్తి దుర్భిక్షం అని కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదని రాజశేఖర్ యువతకు మార్గదర్శకంగా నిలుస్తు న్నారు. గ్రూప్ 2 లో మంచి ర్యాంక్ సాధించిన రాజశేఖర్ ను గ్రామస్తులు అబినందిం చినారు. తమ గ్రామానికి చెందిన యువకుడు మంచి ర్యాంక్ సాధించడం తమకు గర్వకారణంగా ఉందని గ్రామస్తులు తెలిపారు.

## పదవతరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందజేత

ఇల్లంతకుంట,ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు గ్రామ యువకుడు పరీక్షా సామాగ్రి అందించారు. హరీష్ యువసేన ఫౌండేషన్ వ్యవస్థాపకులు మామిడి హరీష్ శనివారం వస్తువులను అందించారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ పూర్వ విద్యార్థిగా విద్యార్థులను ప్రోత్సహించుటకు తమ వంతు సాయం అందించానని అన్నారు. ఉన్నత విద్యకు పదవ తరగతి మొదటి మెట్టు గా భావించి పరీక్షలు బాగా రాయాలన్నారు. భవిష్యత్ లో ఉన్నత స్థితి లో ఉండాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయులు, యువజన సంఘ సభ్యులు నాగసముద్రాల సంతోష్, దుర్శంట్ల ప్రశాంత్, ఒరగంటి శేఖర్, అరవింద్ విద్యార్థులు పాల్గొన్నారు.

## డిటిఎఫ్ మండల శాఖ అధ్యక్షుడుగా నరేందర్ రెడ్డి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



డిటిఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు గా తూముకుంట నరేందర్ రెడ్డి శనివారం ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు.మండల కేంద్ర ములో జరిగిన సర్వసభ్య సమావేశంలో డిటిఎఫ్ ఎన్నికల పరిశీలకులుగా ఆర్ రామేశ్వర్ రెడ్డి పర్యవేక్షణలో నూతన అధ్యక్షుడిని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా సుద్దాల రమేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్షులు నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పిఆర్సి వెంటనే ప్రకటించాలని, అదేవిధంగా పెండింగ్ లో ఉన్న ఐదు డిఏలను తక్షణమే ప్రకటించాలన్నారు. హెల్త్ కార్డు మంజూరు చేయాలని ,సిపిఎస్ ను రద్దు చేయాలని కోరారు. పెండింగ్ లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కృష్ణారెడ్డి, శ్రీనివాస్, అశోక్ రెడ్డి, స్వామి రెడ్డి, హరిప్రసాద్,మధు,రమేష్, స్వప్న, సునీత పాల్గొన్నారు.

## మద్యం మత్తులో స్నానం చేసేందుకు చెరువులో దిగి ఈత రాక మృతి

ముత్తారం, ప్రభాతవార్త.
మద్యం మత్తులో స్నానం చేసేందుకు చెరువులో దిగి ఈత రాక నీట మునిగి వ్యక్తి మృతి చెందిన సంఘటన ముత్తారం మండలం లక్కారం గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ముదురుకోళ్ల సమ్మయ్య (45) హోళీ పండగ సందర్భంగా మద్యం సేవించి, లక్కారం చెరువులో స్నానం చేసేందుకు దిగి ఈ క్రమంలో ఈత రాక నీటిలో మునిగి మృతి చెందాడు. మృతుని తండ్రి ముదురుకోళ్ల కొమురయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఎలాంటి పని చేయకుండా సమ్మయ్య ఇంట్లోనే ఉంటున్నాడని, తరుచూ మద్యం సేవించి భార్య రమతో గొడవ పడి ఆమెను ఇంట్లో నుంచి వెళ్లగొట్టాడని తెలిపారు. శుక్రవారం హోళీ పండగ సందర్భంగా డబ్బులు అడ్డుక్కొని మద్యం సేవించి ఇంటి నుంచి బయటకు వెళ్లాడని పేర్కొన్నారు. రాత్రి వరకు కూడా ఇంటికి తిరిగి రాలేదని తెలిపారు. చెరువు కట్ట వద్ద సమ్మయ్య బట్టలు, ఆధార్ కార్డు, పర్సు ఉన్నాయని గ్రామానికి చెందిన బర్ల లక్ష్మీకి గుర్తించి, కుటుంబ సభ్యులకు తెలియజేయడంతో అక్కడి వెళ్లి చూసిన ఆచూకీ లభించలేదని, శనివారం ఉదయం చెరువులో సమ్మయ్య మృతదేహం లభ్యమైందని తెలిపారు. సంఘటన స్థలానికి ముత్తారం ఎస్ఐ గోపతి నరేష్ చేరుకొని, స్థానికుల సహాయంతో మృతదేహాన్ని చెరువు నుంచి బయటకు తీయించగా, సమ్మయ్య మృతదేహంగా కొమురయ్య గుర్తించాడు. ఈ మేరకు కొమురయ్య ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని, మృతదేహాన్ని మంథని మార్చురికి పంపినట్లు ఎస్ఐ తెలిపారు.

## పేకాట రాయుళ్లు అరెస్ట్

ప్రభాత వార్త ఎలిగేడు:



ఎలిగేడు మండల కేంద్రంలో పేకాట ఆడుతున్నారని పక్కా సమాచారంతో జూలపల్లి ఎస్సై సనత్ కుమార్ ఆధ్వర్యంలో పేకాట స్థావరం వద్దకు చేరుకొని పేకాట ఆడుతున్న తిరుపతి నారాయణ బాలాజీ లను పట్టుకొని వీరి వద్ద నుండి 6000 నగదు మూడు సెల్ఫోన్లను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు ఎస్ఐ వెంట హెడ్ కానిస్టేబుల్ కాంతయ్య కానిస్టేబుల్స్ మనోహర్ పవన్ అజీముద్దీన్ లు ఉన్నారు

## నేరాలు-దారుణాలు

## లారీని ఢీ కొట్టిన ఆటో

-స్కూల్ విద్యార్థులకు తీవ్ర గాయాలు
-పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



ఆగి ఉన్న లారీని ఆటో ఢీ కొనగా ఆటోలో ఉన్న విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. సుల్తానాబాద్ లోని ఆల్ ఫోర్స్ స్కూల్ కు సంబంధించిన పలువురు విద్యార్థులు స్కూల్ ముగిసిన అనంతరం సుల్తానాబాద్ నుండి పెద్దపల్లికి ఆటోలో వెళ్తున్న క్రమంలో మండలంలోని చిన్నకల్వల రాజీవ్ రహదారిపై రోడ్డు ప్రక్కనే ఆగి ఉన్న లారీని ఆటో ఢీ కొనడంతో, ఆటోలో ప్రయాణిస్తున్న పలువురు విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. గాయాలైన విద్యార్థులను పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. విద్యార్థి కాలుకు తీవ్ర గాయం కాగా కరీంనగర్ ఆస్పత్రికి తరలించారు. సంఘటన స్థలాన్ని పెద్దపల్లి ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్ , సుల్తానాబాద్ ఎస్సై శ్రావణ్ కుమార్ చేరుకొని ఘటనకు సంబంధించిన వివరాలు సేకరిస్తున్నారు.

## గంజాయి సేవించడం చట్టరీత్యా నేరం

450 గ్రాముల గంజాయి,4 సెల్ ఫోన్లు స్వాధీనం
బీహార్ కు చెందిన నలుగురు వ్యక్తులు అరెస్ట్
మెట్ పల్లి సిఐ నిరంజన్ రెడ్డి

మెట్ పల్లి, ప్రభాతవార్త:




మాదకద్రవ్యాల్లో ఒకటైన గంజాయి అమ్మినా, కొన్నా, సేవించినా చట్టరీత్యా నేరంగా పరిగణించి,కఠిన చర్యలు తీసుకుంటామని మెట్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నిరంజన్ రెడ్డి అన్నారు.వివరాల్లోకి వెళితే.. సి ఐ నిరంజన్ రెడ్డి కథనం ప్రకారం.. మెట్పల్లి పట్టణంలోని శాంతినగర్ కాలనీలో ఓ ఇంటిలో కొంతమంది వ్యక్తులు గంజాయి త్రాగుతున్నారని కాలనీవాసుల సమాచారం మేరకు సిఐ నిరంజన్ రెడ్డి,ఎస్ ఐ కిరణ్ కుమార్,ఏ ఎస్ ఐ సత్తయ్య పోలీసు సిబ్బందితో కలిసి శనివారం దాడులు నిర్వహించగా.. బీహార్ రాష్ట్రానికి చెందిన నలుగురు వ్యక్తులు రూపేష్ కుమార్, సునీల్ కుమార్, సంతోష్ కుమార్, చోటు కుమార్ లు గంజాయి సేవిస్తుండగా వారిని అదుపులోకి తీసుకుని,వారి నుండి 450 గ్రాముల గంజాయి,అశోక్ లీలాండ్ వాహనం, నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు.అనంతరం వారిని పోలీసులు విచారించగా..నిందితులు కొన్ని నెలల క్రితం మెట్పల్లికి వచ్చి హమాలి పని చేస్తూ, శాంతినగర్ లో ఒక ఇల్లును అద్దెకు దిగారు. ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో బీహార్ రాష్ట్రం నుండి గంజాయిని తీసుకొని మెట్పల్లి కి వచ్చి,వీరు గంజాయి సేవిస్తూ, మెట్పల్లి, మల్లాపూర్ పరిసర ప్రాంతాలలో గంజాయిని చిన్న చిన్న ప్యాకెట్లుగా తయారు చేసి రూ. 500 లకు ఒక ప్యాకెట్ చొప్పున అమ్ముచున్నారని తెలిపారు.అలాగే వీరు తిరగడానికి వీరి యజమాని పసుపు,మక్కల వ్యాపారి యొక్క అశోక్ లీలాండ్ వెహికల్ లో మెట్పల్లి, మల్లాపూర్ ఏరియాలో అమ్మడానికి తిరుగుతుండేవారని అన్నారు.వీరు బయటి నుండి అద్దె గదికి వచ్చి తరచు గంజాయి సేవిస్తుండగా..గంజాయి వాసన చుట్టుపక్కల వారు పసిగట్టి పోలీసులకు ఫిర్యాదు చేశారు.దీంతో సదరు వ్యక్తులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచినట్లు,గంజాయి అమ్మేవారి,సేవించేవారి సమాచారం అందిస్తే గోప్యంగా ఉంచుతామని సిఐ తెలిపారు.

# కోరుట్ల వార్త

## ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డి సస్పెండ్ చేయడాన్ని ఖండిస్తున్నాం

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**



ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి సస్పెండ్ చేయడాన్ని ఖండిస్తున్నామని టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు చీటి వెంకట్రావులు అన్నారు కోరుట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండల పట్టణ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల శాసన సభ ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి సస్పెండ్ చేయడం సరికాదన్నారు. ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి సస్పెండ్ యావత్ తెలంగాణ పక్షాన ప్రజల గొంతు వినిపించే తరుణంలో కాంగ్రెస్ చెసే కుళ్ళు రాజకీయాలకు నిదర్శనం గా కాంగ్రెస్ పార్టీ తొత్తుగా స్పీకర్ వ్యవహరించడం సబాబు కాదన్నారు. తెలంగాణ వాదనను నాలుగు కోట్ల ప్రజల పక్షాన వినిపించే గొంతులను ఈ విదంగా సస్పెండ్ చేయటం విడ్డూరం యిటువంటి చరిత్ర కాంగ్రెసు కు చెల్లిందని ఇకనైనా యిటువంటి తీరును మానుకోవాలని డిమాండ్ చేశారు. సస్పెన్షన్ ను వెనుకకు తీసుకోవాలని లేని సందర్భంలో యావత్ తెలంగాణ ఉద్యమం మరింత తీవ్రం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు , మాజీ ఎం పీ టీ సి లు, బి ఆర్ ఎస్ యువజన నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు

## హైమాస్ లైట్స్ ప్రారంభం

**మేడిపల్లి, ప్రభాతవార్త**



ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు మేడిపల్లి మండల కేంద్రం లో అయ్యప్ప, మార్కెండేయ గుడి ఆవరణలో మాల సంఘంలో ఏర్పాటు చేసిన హైమాస్ లైట్స్ ను మేడిపల్లి గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి నీరజ, కార్యదర్శి సంతోష్ రావు లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మేడిపెల్లి మండల అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి, భీమారం మండల అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి మాజీ సర్పంచులు ఊరుమడ్ల నర్సయ్య బొంగోని రాజగౌడ్ తేలు నరేష్ అంగడి ఆనంద్,గోపు రాజారెడ్డి రావు శ్రీను వాసు రావు మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు ఎస్సీ సెల్ అధ్యక్షులు మేధరి లాజర్ గారు, కొమురయ్య, శ్రీపతి దామోదర్, వినయ్ రెడ్డి మెట్టు ప్రకాష్ మేదరి శ్యామ్ దామెర సాల్మన్ మెట్టు దేవయ్య మేదరి ఆశీర్వాదం మెట్టు దాస్, శ్రీనివాస్ దామెర బెంజిమెన్ బంద్ర గంగయ్య మేదరి సామెల్ దామెర స్వామి మెట్టు పెద్ద నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రుల పాద పూజ ఉత్సవం

**మేడిపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని కొండాపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులకు పాదపూజోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జన్మనిచ్చిన తల్లిదండ్రులను, చదువు చెప్పిన గురువులను ఎప్పటికీ జీవితంలో మరచి పోకూడదని అలాగే పెద్దల పట్ల గౌరవంతో ఉండాలని సూచించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణు ఉపాధ్యాయులు రోజ రాణి, వెంకటేష్, నరేంద్ర, పవన్, సి ఆర్ పి. చంద్రశేఖర్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ధ్యానంతో పరిపూర్ణ ఆరోగ్యం

### ప్రారంభమైన హార్ట్ ఫుల్ నెస్, రామచంద్ర మిషన్ ధ్యానోత్సవం...



**కోరుట్ల, ప్రభాతవార్త** ధ్యానంతో మానసిక, శారీరక సమస్యలు దూరమై మనకు పరిపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని హార్ట్ ఫుల్ నెస్, రామచంద్ర మిషన్ ట్రైనర్ హరికృష్ణ పేర్కొన్నారు. హార్ట్ ఫుల్ నెస్ సంస్థ రామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణంలోని వాసవి కళ్యాణ భవనంలో 3 రోజుల ఉచిత ధ్యాన శిక్షణ కార్యక్రమం శనివారం ప్రారంభమైంది. మొదట నిర్వాహకులు మంచాల కృష్ణ మాట్లాడుతూ హార్ట్ ఫుల్నెస్ సంస్థ లక్ష్యాలను పరిచయం చేశారు. ధ్యాన శిక్షకులు హరికృష్ణ మాట్లాడుతూ ధ్యానం చేయడం వల్ల ఆధ్యాత్మికతతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. మన ప్రస్తుత స్థితి నుంచి ఉన్నత స్థితికి చేరుకోవడానికి ప్రశాంతంగా, ఆరోగ్యంగా ఉండడానికి ధ్యానం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కేఎల్ఎన్ కృష్ణ, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మోటూరి రాజు, పడిగెల శ్రీనివాస్, బట్టు హరికృష్ణ, నీలి కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న సామాజికవేత్త

**గంగాధర ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని మల్లాపూర్ గ్రామానికి చెందిన మొగలోజీ బాలయ్య (కమ్మరి బాలయ్య) శనివారం రోజున అనారోగ్యంతో మరణించడు. విషయం తెలుసుకున్న సామాజికవేత్త టీ ఎల్ యువసేన అధినేత తుడి లచ్చన్న వెంటనే స్పందించి తక్షణ సహాయం కింద దహన సంస్కారాలకు పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు పాల్గొన్నారు

## మత్తు వద్దు భవిష్యత్తు ముద్దు

**గంగాధర ప్రభాతవార్త**



కరీంనగర్ రూరల్ ఎక్సైజ్ స్టేషన్ ఆధ్వర్యంలో గంగాధర మండలం బూరుగుపల్లి జిల్లా పరిషత్ఉన్నత పాఠశాలలో మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు ఈ సందర్భంగా రూరల్ ఎక్సైజ్ ఎస్సై విజయభాస్కర్ మాట్లాడుతూ మత్తు పదార్థాలను సేవించవద్దని భవిష్యత్తును కాపాడుకోవాలని సూచించారు ప్రతిజ్ఞ కృతజ్ఞ చేయించారు అనంతరం మత్తు పదార్థాలపైన అవగాహన కార్యక్రమం నిర్వహించి కాన్సియస్నెస్ క్లబ్ ఏర్పాటు చేసి విద్యార్థులకు బ్యాడ్జీలు ప్రధానం చేశారు యువత మత్తు పదార్థాల బారినపడి వారి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, మత్తు పదార్థాల వలన మానసికంగా, శారీరకంగా,ఆర్థికంగా మరియు సామాజికంగా ఎదురయ్యే ఇబ్బందులను విద్యార్థుల కు వివరించి వారి భవిష్యత్తు కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నషా ముక్త్ భారత్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ మాలతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,ఎక్సైజ్ సిబ్బంది అశోక్ తదితరులు పాల్గొన్నారు

## ఐఎన్‌టియుసి రామగుండం రీజియన్ ముఖ్య నాయకుల సమావేశం

**గోదావరిఖని, ప్రభాతవార్త.**



ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చెర్మన్ జనక్ ప్రసాద్ అధ్యక్షతన గోదావరి ఖనిలోని జనక్ భవన్‌లో శనివారం ఐఎన్‌టియుసి రామగుండం రీజియన్ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రీజియన్‌లోని అన్ని ఏరియా, ఫిట్ కమిటీల నిర్మాణం, బలోపేతం, యూనియన్ బలోపేతం కోసం గనుల వద్ద బాయి బాట నిర్వహించి కార్మికులకు బొగ్గు గనుల వేలం గురించి అవగాహన కల్పించడం, సింగరేణి రణభేరి యాత్ర, సింగరేణి తల్లి విగ్రహ ప్రతిష్ఠాపనపై చర్చ, యూనియన్ వికేంద్రీకరణపై దృష్టి పెట్టడంపై చర్చించారు. ఈ సమావేశంలో యూనియన్ సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు నరసింహ రెడ్డి, ధర్మపురి, జనరల్ సెక్రటరీలు లక్ష్మీ ృపతి గౌడ్, వికాస్ కుమార్ యాదవ్, మహిళా అధ్యక్షురాలు శేషా రత్నం, ఆర్జీ 1 వైస్ ప్రెసిడెంట్ సదానందం, ఆర్జీ 2 వైస్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్, ఆర్జీ 3 వైస్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు దాస్, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ సత్యనారాయణ రెడ్డి, రీజినల్ జనరల్ సెక్రటరీ ఆరెపల్లి శ్రీనివాస్, మైనింగ్ స్టాఫ్ ఇన్‌చార్జ్ పోతరబోయిన సమ్మయ్య, జాయింట్ జనరల్ సెక్రటరీలు గడ్డం కృష్ణ, దేవులపల్లి రాజేందర్, బత్తుల పోచయ్య, గంద్ర దామోదర్, డిప్యూటీ జనరల్ సెక్రటరీలు సంపత్ రెడ్డి, భీముని సత్యనారాయణ, బేబీ శ్రీనివాస్, సెంట్రల్ సెక్రటరీలు రామారావు, నవీన్ కుమార్, సాయి కృష్ణ, పుట్ట రమేష్, మంద రమేష్, మహిళా నాయకురాలు శ్రీమతి రెడ్డి, సుశీల, లలిత శ్రీతోపాటు సెంట్రల్ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి విరాళం అందజేసిన తుడి లచ్చన్న

**గంగాధర..ప్రభాత వార్త**



గంగాదర మండలం కేంద్రంలోని ఘర్షకుర్తి గ్రామంలో స్వయంభు వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి ని దర్శించుకున్న చొప్పదండి నియోజకవర్గం సామాజికవేత్త తుడి లచ్చన్న ఆలయ అభివృద్ధి కొరకు గదుల నిర్మాణానికి 20వేల రూపాయల విరాళం. ఆలయ కమిటీ కి ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కల్వకోట శ్రీనివాసరావు తుడి లచ్చన్నకు శాలువాతో సత్కరించి బ్రహ్మశ్రీ యాదగిరి ఆచార్యులు ఆశీర్వదించారు. ముందు ముందు మీరు ఇంకా ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేయాలని ఆ భగవంతుడు మీకు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని స్వామివారిని వేడుకున్నారు. గ్రామంలోని కురుమ కుల గురువైన బీరప్ప గుడి ఆలయ నిర్మాణ మునకు. టి ల్ యువ సేన అధినేత.సామాజికవేత్త.తుడి లచ్చన్న.పదివేల రూపాయల ఆలయ కమిటీకి సభ్యులకు ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో కుల పెద్దలు ప్రజలు పాల్గొన్నారు

# దివ్యాంగ విద్యార్థులకు సహాయ ఉపకరణాల పంపిణీ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:






అలీం కో సంస్థ కార్పొరేషన్ సహకారంతో, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న దివ్యాంగ విద్యార్థులకు అవసరమైన సహాయ ఉపకారణాలను పంపిణీ చేశారు. శనివారం జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (ఓల్డ్) హైస్కూల్లో లో ఈ పంపిణీ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ దివ్యాంగ విద్యార్థులకు సహాయ పకరణాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు అనేక పథకాలు ప్రవేశపెట్టిందని దానిలో భాగంగా ఈరోజు ఈ పరికరాలను పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. చిల్డ్రన్ స్పెషల్ నీడ్స్ స్కూల్లో చదువుతున్న అంగవైకల్యం వున్న విద్యార్థులకు ఆలింకా కార్పొరేషన్ ద్వారా సుమారు 10 లక్షల విలువైన పరికరాలను 120 మంది పిల్లలకు ఈరోజు అందజేయడం జరిగింది అన్నారు. అలాగే నెక్స్ట్ ఫేస్ లో కూడా ఇంకా ఎవరైతే డిసిబిలిటీ పిల్లలు చదువుతున్న విద్యార్థులు ఉంటారు వారందరి కూడా అందజేస్తామని తెలిపారు. విద్యార్థులకు తల్లిదండ్రులు లు గురువులు వారిని ఆదర్శంగా తీర్చిదిద్ది ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో, ఆర్డీవో మధు సుధను, జిల్లా విద్యాధికారి రాము, జిల్లా శిశు సంక్షేమ అధికారి నరేష్, అలీమ్ కో సంస్థ ప్రతినిధులు సిబ్బంది పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



## బ్రెయిన్ ట్యూమర్ తో బాధపడుతున్న విద్యార్థినికి ఉపాధ్యాయులు తోటి విద్యార్థులు ఆర్థిక సహాయం

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:





జగిత్యాల మండలం రూరల్ గ్రామం కండ్లపల్లి తెలంగాణ మోడల్ స్కూల్లో 9వ తరగతి చదువుతున్న జగిత్యాల పట్టణానికి చెందిన కనగాల సింధు శ్యాం కుమార్ కుమార్తె కనగాల దీపిక గత కొద్ది రోజులుగా బ్రెయిన్ ట్యూమర్ తో బాధపడుతున్న విషయం తెలిసిన పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తమవంతుగా ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి అందించాలని పాఠశాల ఉపాధ్యాయులు 21500 / రూపాయలు మరియు విద్యార్థులు 24700/ రూపాయలు మొత్తం 46200/ రూపాయలను అదే స్కూల్లో పదవ తరగతి చదువుతున్న దీపిక అక్క కనకాల దుర్గకు అందజేయడం జరిగింది కనగాల దీపిక యొక్క ఆరోగ్యం తొందరగా కోలుకోవాలనీ పాఠశాల ప్రిన్సిపల్ సరిత దేవి వైస్ ప్రిన్సిపల్ నాగేష్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు ప్రార్థిస్తున్నారు దాతలు ఎవరైనా వైద్య సేవల కోసం సహాయం చేయదలచిన వారు వారి యొక్క ఫోన్ పే నెంబర్ 9390320206 కు సహాయం అందించగలరు వారు కోరారు.

# మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట

సభ్యత్వం పై మరింత దృష్టి సారించాలి
మహిళా కాంగ్రెస్ జగిత్యాల
జిల్లా ఇంచార్జి సుగుణ

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని మహిళా కాంగ్రెస్ జగిత్యాల జిల్లా ఇంచార్జి, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు సుగుణ అన్నారు. జగిత్యాల పట్టణంలోని ఇందిరా భవన్ లో శనివారం మహిళా కాంగ్రెస్ జిల్లా బాధ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యత్వం సాగుతున్న తీరుని అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూమహిళల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడంతో పాటు చిత్తశుద్ధితో అమలు చేస్తుందన్నారు. మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దెల ప్రభుత్వం కృత నిశ్చయంతో పనిచేస్తుందన్నారు. గత సెప్టెంబర్ 15 న మహిళా కాంగ్రెస్ సభ్యత్వం నమోదు ప్రక్రియ ప్రారంభం అయ్యిందని, నేటి వరకు సభ్యత్వం నమోదు కొనసాగుతుందన్నారు. జిల్లాలో వివిధ హోదాల్లో పనిచేస్తున్న మహిళా కాంగ్రెస్ బాధ్యులు విధిగా తమవంతు సభ్యత్వాలను చేయించాలని సూచించారు. ఇప్పటికే తెలంగాణ మహిళా కాంగ్రెస్ సభ్యత్వంలో దేశంలోనే అన్ని రాష్ట్రాలా కన్న ముందు వరుసలో ఉండడం హర్షనీయమన్నారు. మరింత ఉత్సాహంతో సభ్యత్వం నమోదు వేగవంతం చెయ్యాలని సుగుణ పిలుపునిచ్చారు. అలాగే స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఆసక్తి ఉన్నవారు ఎన్నికల్లో పోటీ చేసి, ప్రజల ఆశీర్వాదంతో గెలవాలని ఆమే ఆకాంక్షి ౦చారు. జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి మాట్లాడుతూజిల్లాలో సభ్యత్వం నమోదు కొనసాగుతుందని, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ స్ఫూర్తితో, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు ప్రోత్సాహంతో, ఇంచార్జి సుగుణ సలహాలు సూచనల మేరకు రాష్ట్రంలోనే సభ్యత్వం నమోదులో జిల్లాను అగ్రగామిగా నిలపాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవిందమ్మా , రాష్ట్ర కార్యదర్శి సుమలత, , మహిళా కాంగ్రెస్ వివిధ హోదాల బాధ్యులు అల్లాల సరిత , పిప్పరి అనిత , అనుమల్ల మంజుల, మచ్చ లావణ్య, మచ్చకవిత, కరుణశ్రీ , పద్మ, హరిత, మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలో ప్రథమ స్థానంలో నిలిచిన తుంగూరు విద్యార్థిని

బీర్‌పూర్ ప్రభాత వార్త :



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లోని తుంగూరు గ్రామ జడ్పిహెచ్ఎస్ హై స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న పుదూరి ప్రణీత పుదూరి భూపతి కూతురు జిల్లా స్థాయి వ్యాసరచన పోటీల్లో ప్రథమ బహుమతి గెలుచుకున్నట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి తెలిపారు. మెట్ పల్లి పట్టణంలో సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో లివింగ్ అండ్ ఫర్ గివింగ్ అనే అంశంపై జిల్లాస్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో నిలవడం చాలా ఆనందంగా ఉందని జిల్లాలో తుంగూరు పాఠశాల విద్యార్థిని ప్రథమ స్థానంలో నిలవడం పాఠశాల కి గర్వకారారణంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా వ్యాసరచన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రనిత ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుంగూరు గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులు యువకులు అభినందించారు.

## మున్సిపల్ కార్మికులకు క్యాప్స్ పంపిణీ

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

వేసవి క్నాల దృశ్య జగిత్యాల మున్సిపల్ డ్రైవర్స్ యూనియన్ సభ్యులకు జగిత్యాల మున్సిపల్ కమిషనర్ బి. చిరంజీవి సన్8వారం క్యాప్స్ పంపిణీ చేయడం జరిగింది. ఇందులో శానిటేషన్ ఇన్స్పెక్టర్ లు, యూనియన్ అధ్యక్షులు మేసు. సతీష్ , జగిత్యాల మున్సిపల్ సంఘ కార్యదర్శి బాలే. అజయ్ కుమార్ మరియు యూనియన్ సహాయ కార్యదర్శి సుద్దాల రాజేందర్.. తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లా సెర్ప్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ కి శ్రద్ధాంజలి ఘటించిన జగిత్యాల మండల సెర్ప్ సిబ్బంది

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండల కార్యాలయంలో శనివారం రోజున పాలకుర్తి మండ్నల పెద్దపల్లి జిల్లా సి సి మేరుగు కుమార స్వామి విధి నిర్వహణలో బైక్ ఆక్సిడెంట్ జరిగి చనిపోవడం జరిగింది వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని జగిత్యాల జిల్లా జగిత్యాల మండల ఎం ఎస్ కార్యాలయ ఆవరణలో మోనం పాటించి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది ప్రభుత్వ పరంగా వారి కుటుంబానికి అండగా నిలవాలి కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల ఎపియం వి. గంగాధర్ డి. యం. జి. యం. దాస్ సి. సి. లు బి. రవీందర్ బి. మరియా పి. గంగారాం పి. విద్యాసాగర్ జి. శ్రీనివాస్ యం. ఎస్. సిబ్బంది పద్మ సురేందర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు



## అత్యుత్తమ సాంకేతికతతో వినియోగదారులకు సేవలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



వినియోగదారునికి అత్యుత్తమ సేవలు అందించడానికి సాంకేతి కతను అందిపుచ్చుకుని అందుకు అనుగుణంగా మరింత మెరుగైన , నాణ్యమైన విద్యుత్ సరఫరా అందిస్తున్నామని జగిత్యాల సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజ నీర్ సాలియా నాయక్ తెలిపారు. అసెట్ మ్యాపింగ్ ట్రాకింగ్ లో అన్ని 33కే వి 11కే వి స్తంభాలకు యూనిక్ పోల్ నెంబర్ పెయింటింగ్ ప్రక్రియను చేపట్టామని , ఇప్పటి వరకు 33 కెవి పోల్ నంబరింగ్ 41 ఫీడర్స్ పూర్తి అయ్యాయని , 11 కెవి పోల్ నంబరింగ్ 61 ఫీడర్స్ పూర్తి చేశామని తెలిపారు . ఎక్కడైనా సమస్య ఉత్పన్నమైతే వెంటనే ఆ పోల్ నెంబర్ ద్వారా అక్కడి లొకేషన్ మ్యాపింగ్ తెలుసుకొని వెంటనే అక్కడికి వెళ్లి సమస్యను త్వరిత గతిన పరిష్కరించవచ్చని అన్నారు . దీని ద్వారా అంతరాయాల సమయాన్ని గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు .ఇట్టి యూనిక్ పోల్ నంబరింగ్ వలన 33 కే వి 11కే వి విద్యుత్ లైన్ల క్రమబద్ద నిర్వహణ. యూనిక్ పోల్ నంబర్లను ఉపయోగించి విద్యుత్ లైన్లు క్రమబద్ధంగా సిబ్బంది పరంగా విభజించి, దశల వారీగా నిర్వహణ చేపట్టి ,అట్టి నిర్వహించిన తాలూకు వివరాలు నమోదు ప్రక్రియ సులభతరంగా చేపట్టవచ్చున్నారు. విద్యుత్ అంతరాయాలు గణనీయంగా తగ్గించడంలో యూనిక్ పోల్ నంబరింగ్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు . వినియోగదారులకు మరింత నాణ్యమైన, మెరుగైన విద్యుత్ సరఫరా అందించడానికి ఎప్పటికప్పుడు నూతన సాంకేతికతను అందిపుచ్చుకొని అందుకు అనుగుణంగా అభివృద్ధిలో ముందుకు వెళ్తున్నామని వివరించారు .

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి రాజేశం గౌడ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



అల్లూరి శ్రీనివాస్ కవిత రావు కూతురు హేమ యశ్వంత్ రాజ్ లా వివాహ వేడుక శంషాబాద్ లోని జి. ఎం. ఆర్ అరిన లో జరిగింది. మాజీ మంత్రివర్యులు తెలంగాణ మొదటి ఆర్థిక సంఘం చైర్మన్ జి రాజేశం గౌడ్ లోక్ జనశక్తి రాష్ట్ర అధ్యక్షులు వికాస్ ఆంధ్రప్రదేశ్ మంత్రివర్యులు నారా లోకేష్ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, బంధుమిత్రులు నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.

# ఘనంగా కాన్సిరాం 91వ జయంతి వేడుకలు

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:



కాన్షీరామ్ 91వ జయంతి సందర్భంగా శనివారం మెట్పల్లి పట్టణంలో గల బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బహుజనులను ఉద్దేశించి బహుజన్ సమాజ్ వాది పార్టీ సీనియర్ నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల లక్ష్మణ్ కాన్సిరాం ఉత్తరప్రదేశ్లో బహుజన సమాజ్ పార్టీ స్థాపించి భారతదేశంలో ఉన్న బహుజనులకు రాజ్యాధికారం ఏర్పాటు చేయాలని లక్ష ్యంతో తన జీవితాన్ని మొత్తం త్యాగం చేసిన మహనీయులు కాన్సిరాం అట్లాగే ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి దళిత స్త్రీ బహెన్ జి కుమారి మాయావతి నాలుగు సార్లు ముఖ్యమంత్రి చేయడం జరిగింది అట్లాగే భారతదేశంలో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలు ఏకమై కన్సీరామ్ ఆలోచనతో విధానాలతో బహుజన రాజ్యం ఏర్పాటు చేయాలని బత్తుల లక్ష్మణ్ కొనియాడారు ఈ కార్యక్రమంలో గోరుమంతుల సురేందర్ నిరటి నరేందర్, కురుమ దేవయ్య, తారి స్వామీ, మేకల ఉపేందర్ సజన పవన్ , మరియు బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జగిత్యాల లో ఐదవ రోజుకు చేరిన ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :

ఎస్సీ వర్గీకరణ ఏబిసిడి చట్టం వచ్చేంతవరకు గ్రూపు 1,2,3 తో కలిపితే అన్ని ఫలితాలు నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ జగిత్యాల పట్టణ కేంద్రంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ జగిత్యాల రూరల్ మండలం అధ్యక్షులు దాసరి సతీష్ మాదిగ మరియు రూరల్ మండలం ప్రధాన కార్యదర్శి నలవాల లక్ష్మణ్ మాదిగ, ఆధ్వర్యంలో ఐదవ రోజు నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..వర్గీకరణకు తక్షణమే అసెంబ్లీ లో చట్టం చేసి ఉద్యోగ నోటిఫికేషన్ ఫలితాలు రిలీజ్ చేయాలి.వర్గీకరణ చేస్తూ అవసరమైతే ఇప్పటివరకు ఇచ్చిన నోటిఫికేషన్ లలో వర్గీకరణ వర్తించేలా జీవో తీసుకొస్తూ అని అసెంబ్లీ సాక్షి గా మాదిగలకు ఇచ్చిన మాట నిలబెట్టుకొని మాదిగలకు న్యాయం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో..ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు. శ్రీను (జగన్). మాదిగ,ఎంఎస్పి.జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ మాదిగ, అట్రాసిటీ. మానిటింగ్ కమిటీ నెంబర్. దుమల రాజ్ కుమార్ మాదిగ జిల్లా ఉపాధ్యక్షులు బోనగిరి కిషన్ మాదిగ నక్క రమేష్ మాదిగ ఎమ్మార్పీఎస్.జిల్లా అధికార ప్రతినిధి బిరుదుల శ్రీనివాస్ మాదిగ అడ్వకేట్ రాజన్న. మాదిగ మహిళా జిల్లా అధ్యక్షురాలు వనిత మాదిగ సీనియర్ నాయకురాలు కాంతక్కమాదిగ జిల్లా కార్యదర్శి సంగేపు ముత్తు మాదిగ. చిర్రా



లక్ష్మణ్ మాదిగ నియోజకవర్గ కోకన్వీనర్ పడేటి సునీల్ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నక్క సతీష్. మాదిగ ఎమ్మార్పీఎస్ అర్బన్ మండల అధ్యక్షులు బాపురపు గంగన్న మాదిగ మండల ఉపాధ్యక్షులు బాలే నరసయ్య మాదిగ తడగొండ భూమయ్య, సింగరపు గంగాధర్ మధు శి తదితరులు పాల్గొన్నారు.

# ఈవో ఆకస్మిక తనిఖీలు

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ పరిసరాల్లో ఉన్న కొబ్బరికాయలు కొట్టే స్థలాలను, బెల్లం దుకాణాన్ని ఈవో వినోద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. భక్తుల పట్ల మర్యాదపూర్వకంగా మెదలాలని సూచించారు. బెల్లం నాణ్యతతోపాటు బెల్లం దుకాణం, కొబ్బరికాయ కొట్టే స్థలాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరూ ఆలయ ప్రతిష్ట పెంచే విధంగా పని చేయాలని అన్నారు. వారి వెంట ఏఈఓలు శ్రావణ్ కుమార్, బ్రహ్మన్నగారి శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ కూరగాయల శ్రీనివాస్, ఆలయ సిబ్బంది ఉన్నారు.

# ఎఐ సైన్స్ ల్యాబ్ ప్రారంభం

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట ప్రాథమిక పాఠశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సైన్స్ ల్యాబ్‌ను జిల్లా ఎంఎం వెల్లి శైలజ, మండల విద్యాధికారి మురళి నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తరగతి గదిలో వెనుకబడిన విద్యార్థుల సామర్థ్యాన్ని తెలుసుకొని, వారి స్థాయికి అనుగుణంగా కంప్యూటర్ ద్వారా విద్యను నేర్పించడం చాలా గొప్ప విషయమని అన్నారు. అసస్మెంట్ లాంగ్వేజ్ లెర్నింగ్, అసెస్మెంట్ మ్యాథమెటిక్స్ లర్నింగ్ ఈ రెండింటిని కలిపి ఎ ఎక్స్ ఎల్ ఫర్ ఎఫ్ఎల్ఎన్‌గా నామకరణం చేయబడిందని తెలిపారు. స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాజేశం మాట్లాడుతూ జిల్లాలో 11 పాఠశాలలు సెలెక్ట్ అయితే అందులో కొనరావుపేట పిఎం శ్రీ పాఠశాల కూడా సెలెక్ట్ కావడం చాలా గొప్ప విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అజ్మీర మదన్ లాల్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కాసర్ల వసంత, మాజీ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ రమేష్ రెడ్డి, ఉపాధ్యాయులు విజయ్ కుమార్, భాస్కర్, రాము, వెంకటేష్, సంజీవ్, ఉపాధ్యాయురాల్లు అనూష, శృతి తదితరులున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి కనికరం లేదు

**జిల్లా బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు అన్నపూర్ణ**

ఇల్లంతకుంట,ప్రభాతవార్త:

మండలములోని పెద్ద లింగాపూర్ లో గత 13 రోజులుగా రిలే నిరాహారదీక్ష చేస్తున్న రైతులను ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గు చేటని జిల్లా బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ పేర్కొన్నారు. సమ్మె చేస్తున్న రైతులను శనివారం ఆమె పరామర్శించారు. 11/6 కాలువ అసంపూర్తి పనులను వెంటనే పూర్తి చేయాలని కోరారు. రెండు మండలాల అధికార, ప్రతిపక్ష పార్టీకి సంబంధించిన ఎమ్మెల్యేలు మరియు ప్రజాప్రతినిధులు ఏ ఒక్కరికి కూడా ఈ దీక్ష కానరావడం లేదా అని ప్రశ్నించారు. మహిళా రైతులు పెద్ద ఎత్తున దీక్ష చేస్తున్న పాలకులకు కానరావడం లేదని ఎద్దేవా చేశారు.ఇదే విధంగా నిరక్ష ్య ధోరణితోనే ఉంటే ఇల్లంతకుంట మండలంలోని నాలుగు గ్రామాలు తంగళ్ళపల్లి లోని ఎనిమిది గ్రామాల రైతులు రోడ్డెక్కే పరిస్థితి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూమల్ల అనిల్ కుమార్, తంగళ్ళపల్లి అధ్యక్షులు వెన్నమనేని శ్రీధర్ రావు ,జిల్లా నాయకురాలు కొలనూరు ముత్తవ్వ, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు పందుగ మాధవి, ఆసాని లావణ్యలింగారెడ్డి, తంగళ్ళపల్లి మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు కోడం భవిత , జిల్లా నాయకులు ఆసాని రామలింగారెడ్డి, బూత్ అధ్యక్షులు పయ్యావుల బాలయ్య, తుమ్మనపల్లి కమలాకర్ రావు, రైతులు పాల్గొన్నారు.

# ఉత్తర తెలంగాణ జిల్లాలో పూలే అంబేద్కర్ జ్ఞానమాల

**మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపాల్ సెక్రటరీ పరికిపండ్ల నరహరికి ఆహ్వానం**

గోదావరిఖని, ప్రభాతవార్త:

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, ఆలయ ఫౌండేషన్, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల చివరి వారంలో ఉత్తర తెలంగాణలోని అన్ని జిల్లాలలో మహాత్మ జ్యోతి రావు పూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, ఆలయ ఫౌండేషన్, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. అంబేద్కర్ జన్మస్థలమైన ఇండోర్ జిల్లా మో పట్టణంలోని అంబేద్కర్ ఇంటిలో అంబేద్కర్ అస్థికల వద్ద, కంకణ దీక్ష చేపట్టడం జరిగిందన్నారు. అదేవిధంగా రైసెన్ జిల్లాలో సామ్రాట్ అశోక చక్రవర్తి గౌతమ బుద్ధుని అస్థికల వద్ద నిర్మించిన సాంచి స్తూపం వద్ద దీక్ష చేయడం జరిగిందని తెలిపారు. పూలే అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమానికి మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ పరికిపండ్ల నరహరిని శనివారం కలిసి ఆహ్వానించినట్లు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, రాష్ట్ర ఉపాధ్యక్షులు,మైస రాజేష్, ఆలయ ఫౌండేషన్ సీఈవో తీట్ల రమేష్ బాబు, డిప్యూటీ సీఈవో మిట్టపల్లి రాజేంద్ర కుమార్‌లు తెలిపారు.

# మెట్‌పల్లి వార్త

## ప్రాథమిక పాఠశాలలో కృత్రిమ మేధ బోధన

మెట్ పల్లి, ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృతిమేధ బోధన (త్రి)ను ప్రవేశపెట్టగా.. మండలంలోని వేంపేట ప్రాథమిక పాఠశాలలో శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు మెరుగైన విద్య వ్యవస్థను తయారుచేయడానికి నిరంతర కృషి చేస్తుందని, అదేవిదంగా తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా ప్రభుత్వం విద్య పట్ల ప్రత్యేకశ్రద్ధ వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సి ఆర్ పి లక్ష్మీ ్మ, ఛైర్మెన్ ఎలాల రమ,ప్రధానోపాధ్యాయులు నాగరాజకుమారి, నర్సయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు గోరుమంతుల ప్రవీణ్, పల్లి శేఖర్ గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ బోధన అమలు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



ఇబ్రహీంపట్నం మండలం లోని ఎర్దండి ఎంపీపీఎస్ పాఠశాల, తిమ్మాపూర్ ఎంపీపీఎస్ పాఠశాలను ఎంపిక చేశారు. పాఠశాలల్లో కృత్రిమ మేధ బోధనను 3,4,5 తరగతుల వారికి మండల విద్యాధికారి బండారి మధు శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి మధు మాట్లాడుతూ ఈ 2 పాఠశాలల్లో విద్యార్థులకు ఏఐ తరగతులను నిర్వహించడానికి ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయి అన్నారు.ఒక్కో పాఠశాలలో స్థానిక ఉన్నత పాఠశాల లోని ఐదు కంప్యూటర్లను ఉపయోగిస్తూ ప్రాథమిక విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగు పరిచేందుకు ప్రభుత్వం ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్) బోధనకు నిర్ణయం తీసుకుంది అని తెలిపారు. 3,4,5 తరగతుల వారికి ప్రతి విద్యార్థి అభ్యసన సామర్థ్యాలను మదింపు చేయడంతో పాటు, వెనుకబడిన విద్యార్థులకు ధారాళంగా చదవడం. గణితంలో చతుర్విధ ప్రక్రియలు చేయడం దీని ద్వారా సులభంగా నేర్పించడం జరుగుతుందని వివరించారు. మునుపటితో పోలిస్తే పురోగతి ఎలా ఉందో పరిశీలించి నివేదికను తయారు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, భూపతి, విజయలక్ష్మి ్మ, నికిత, మాజీ ఎంపీపీ దేవేందర్, సింగిల్ విండో చైర్మన్ బాన శ్రావణ్, మాజీ వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, తల్లిదండ్రులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మీసేవ కేంద్రాన్ని తనిఖీ చేసిన తహసిల్దార్

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండలంలోని గోదురు గ్రామంలో ఉన్న మీసేవ కేంద్రాన్ని ఇబ్రహీం పట్నం తహసిల్దార్ ప్రసాద్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం దరఖాస్తుల దారులను విచారించి వారి వాంగ్మూలాలను తీసుకున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారమే ధరలు తీసుకుంటున్నారా లేక ఇంకా ఎక్కువ ఏమైనా తీసుకుంటున్నారా అనే అంశాలను తాహసిల్దార్ అడిగి తెలుసుకున్నారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం కేంద్రంగా సీఎంఆర్ఎఫ్ దందా

### జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు సిద్ధం వేణు

### అనారోగ్యానికి గురైన బాధితులకు అందాల్సిన చెక్కులు పక్కదారి

ఇల్లంతకుంట, ప్రభాతవా

బ్హాధితులకు అందాల్సిన సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులు కాంగ్రెస్ నాయకుల జేబుల్లోకి వెలుతున్నాయని మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు ఆరోపించారు. మండల కేంద్రములో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం కేంద్రంగా దందా కొనసాగుతుందని తెలిపారు. మండల కేంద్రానికి చెందిన కూనబోయిన రవి అనే వ్యక్తి యొక్క 60 వేల చెక్కుని రహీంఖాన్ పేట కు చెందిన కత్తి రవి ఖాతాలో జమ చేసుకుని కాంగ్రెస్ నాయకులు గద్దలెక్క పంచుకున్నారన్నారు. అదేవిధంగా వల్లంపట్ల గ్రామానికి చెందిన ఎల్. శ్రీనివాస్ చనిపోతే 26 వేల రూపాయల చెక్కు మంజూరి కాగా ఆ గ్రామ కాంగ్రెస్ నాయకుడు మరో గ్రామానికి చెందిన ఎల్.శ్రీనివాస్ అనే వ్యక్తి పేరు మీద జమ చేసి లబ్ధిదారుడు, నాయకుడు కలిసి పంచుకున్నారని ఆరోపించారు. ఎల్ శ్రీనివాస్ కు సంబంధించిన 26 వేల చెక్కు డబ్బులు వల్లంపట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు ఫోన్ పే ద్వారా



తీసుకున్నట్లు సమాచారం. రహీంఖాన్ పేట సీఎం ఆర్ఎఫ్ చెక్కు గోల్ మాల్ విషయములో అసలు దొంగలను వదిలి మామూలు కార్యకర్తను సస్పెండ్ చేశారని అన్నారు.ఎమ్మెల్యే వెంటనే చెక్కుల గోల్ మాల్ కు పాల్పడిన వారిని అరెస్టు చేయించాలని డిమాండ్ చేశారు.ఇప్పటి వరకు సుమారు 50 లక్షల వరకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల కుంభకోణం జరిగినట్లు సమాచారం ఉందన్నారు.ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ గెలిచినప్పటి నుంచి ఎన్ని చెక్కులు వచ్చాయో నియోజకవర్గములోని ఏ గ్రామంలో ఎంత మందికి వచ్చాయో లబ్ధిదారులకు ఎంత మందికి డబ్బులు జమ అయ్యాయో ఏసీబీ విచారణ జరిపించాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొల్లం వెంకన్న, సాదుల్, కొట్టే వెంకన్న, ఒల్లాలా రవి, కూనబోయిన రఘు, కూస నరేష్, దయ్యాల మహేష్, సదువాల సత్యం, సదువాల పర్శరాం, కాదుపాక రాములు,మోండయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త

## బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుంది

వీర్నపల్లి ప్రభాత వార్త //



కరీంనగర్ జిల్లా చెల్మడ ఆనందరావు మెడికల్ కళాశాలలో రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త దర్శనాల కరణకర్ ఇటీవల కోనరావుపేట మండలం ఎగ్లాస్ పూర్ రోడ్డు ప్రమాదంలో గాయపడీ చికిత్స పొందుతున్న పార్టీ కార్యకర్తను శనివారం రోజు చల్మడ ఆనందరావు మెడికల్ కళాశాలలో పరామర్శించిన రాజన్న సిరిసిల్ల జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య,నాఫ్స్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు వీర్నపల్లి మండల అధ్యక్షులు రాజిరెడ్డి, సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం,జిల్లా బంజారా సేవాసంఘం నాయకులు గుగులోతు సురేష్ నాయక్,వీర్నపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ బోయిని రవీ, ఉన్నారు

## ఉపాధి కూలీలకు పని దినాలు పెంచాలి

ఇల్లంతకుంట, ప్రభాతవా



గ్రామీణ ప్రాంతాల్లో పని చేస్తున్న ఉపాధి కూలీల పని దినాలు పెంచాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు పేర్కొన్నారు. మండలంలోని పొత్తూరు, వెంకట్రావు పల్లె గ్రామాలలో శనివారం గ్రామ సభలను ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వేణు మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా గ్రామ సభలను ఏర్పాటు చేశామన్నారు. ఏప్రిల్ 9న మండల మహాసభను మండల కేంద్రంలో నిర్వహిస్తామని సూచించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధి హామీలో 200 రోజులు సంవత్సరంలో పని కల్పించాలని, రోజుకు 700 రూపాయలు ఉపాధి కూలీలకు డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇండ్లు లేని నిరుపేదలందరికీ ఇంటి స్థలం కేటాయించి ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు. తంగళ్ళపల్లి, ఇల్లంతకుంట మండలాలలోని పదివేల ఎకరాలకు సాగునీరు అందించే ఆరవ కెనాల్ పనిని పూర్తి చేసి సాగునీరు అందించి రైతులు వేసిన పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే ఎండిపోయిన పంటలకు ప్రభుత్వం పరిహారం చెల్లించాలని కోరారు. రిలే నిరాహారదీక్ష చేస్తున్న రైతుల డిమాండ్ ను స్థానిక ఎమ్మెల్యే నెరవేర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సంఘం జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు తీపి రెడ్డి తిరుపతిరెడ్డి , ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మంద అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు గడపగడప తెలపాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త



రాజన్న సిరిసిల్ల జిల్లాలో మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదు రాష్ట్రంలోనే ముందు వరసలో నిలుపాలని మహిళా కాంగ్రెస్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి స్టేట్ వైస్ ప్రెసిడెంట్ సుగుణ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా మహిళా కాంగ్రెస్ రాజన్న సిరిసిల్ల జిల్లా విభాగం సభ్యత్వ నమోదు సమావేశంకు ముఖ్య అతిథులుగా జిల్లా రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి సుగుణ , గోవిందమ్మ, సుమలత హాజరయ్యారు . ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి మాట్లాడుతూ గత సెప్టెంబర్ 15 నుండి మహిళా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం నుండి సభ్యత్వం నమోదు ప్రక్రియ ప్రారంభం అయిందన్నారు. మహిళ కాంగ్రెస్ లో జిల్లా విభాగంలో బాధ్యతలు నిర్వహిస్తున్న వారందరు సభ్యత్వం నమోదు చేయించాలన్నరు . సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి మహిళా నాయకురాలు విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు. సభ్యత్వం నమోదు ప్రక్రియలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచిందని, రాజన్న సిరిసిల్ల జిల్లాను సైతం రాష్ట్రం లో ముందు నిలపాలన్నారు. ప్రతి ఒక్కరు తమ వంతు తోడ్పాటును అందించాలన్నారు . రానున్న రోజుల్లో వచ్చే ఎన్నికలలో అవకాశం వస్తే ప్రతి మహిళా విజయం సాధించాలని సూచించారు. మహిళా కాంగ్రెస్ రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత సభ్యత్వ నమోదును పెంచాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రతి గడప గడపకు తీసుకెళ్లి అర్థం అయ్యేలా వివరించాలని అన్నారు . ఈ సమావేశంలో సిరిసిల్ల టౌన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు స్వరూప , కాంగ్రెస్ యూనియన్ నాయకురాలు మడుపు శ్రీదేవి, బొప్పాపూర్ ఏఎంసీ చైర్మన్ షేక్ సాబేరా బేగం, బ్లాక్ ప్రెసిడెంట్ రమాదేవి, జిల్లా జనరల్ సెక్రెటరీ కోడం అరుణ, సుధా రోజా ,లత ,హారిక రెడ్డి, వనిత, సానియా, లత, కాంగ్రెస్ మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శుభోదయ పాఠశాలలో సైన్స్ వైజ్ఞానిక ప్రదర్శన

.తంగళ్ళపల్లి,మార్చి 15,ప్రభాతవార్త



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని సరస్వతీ శుభోదయ ఇంగ్లీష్ మీడియ పాఠశాలలో సైన్స్ వైజ్ఞానికా ప్రదర్శన కార్యక్రమము నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప,ఎంఈఓ భూక్యరాజు,మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రజిని లు ముఖ్యఅతిథిలుగా హాజరై విద్యార్థులు రూపొందించిన హైడ్రాలిక్ క్రేన్,మైక్రోస్కోప్,ఎయిర్ పొల్యూషన్ అండ్ డ్రైనేజీ సిస్టం,కార్బన్ ప్యూరిఫికేషన్,హార్ట్ పంపు సిస్టం,కిడ్నీస్ వర్కింగ్ సిస్టం,లంగ్స్ బ్రీతింగ్ సిస్టం,డే అండ్ నైట్ సిస్టం పరికరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప మాట్లాడుతూ విద్యార్థుల యొక్క సృజనాత్మకతను బయటకు తీస్తూ ఆలోచన విధానాన్ని పెంపొందిస్తూ కొత్తగా సైన్స్ కు సంబంధించిన ఆవిష్కరణలు చేయడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస యాదవ్,పాఠశాల ప్రిన్సిపాల్ మాధవి లతా రెడ్డి,ప్రైమరీ ఇన్చార్జి పద్మశ్రీ, సైన్స్ విభాగం బాలరాజు,మమత,గిరిజ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

## వధూవరులను ఆశీర్వదించిన భాజపా మండల అధ్యక్షులు

వీర్నపల్లి ప్రభాత వార్త /

రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం ఎర్రగడ్డ తండా గ్రామంలో శనివారం రోజు జరిగిన బానోత్ వారి వివాహ మహోత్సవనికి హాజరై నూతన వధువరులు లావణ్య రాములను ఆశీర్వదించిన భారతీయ జనతా పార్టీ వీర్నపల్లి మండల అధ్యక్షులు మాలోత్ లక్పతి నాయక్ సీనియర్ నాయకులు కేలోత్ గంగ్య నాయక్ బానోత్ శ్రీనివాస్ నాయక్, గ్రామ మాజీ సర్పంచ్ భూక్య జగ్మాల్ నాయక్,బానోత్ గజన్ లాల్,సీతారాం నాయక్ తండా గ్రామ మాజీ సర్పంచ్ భూక్య రవినాయక్,నవీన్ నాయక్ బానోత్



## నేరళ్ల లో ఉచిత పశు వైద్య శిబిరం

.తంగళ్ళపల్లి,మార్చి 15,ప్రభాతవార్త

..సిరిసిల్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో తంగళ్ళపల్లి మండలం, నేరెళ్ల గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఎంసీ చైర్పర్సన్ వెలుముల స్వరూపా తిరుపతిరెడ్డి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఆరు నెలలకు ఒకసారి నిర్వహించే ఉచిత పశు వైద్య శిబిరాన్ని రైతులు ఉపయోగించుకోవాలని అన్నారు. పశువులకు వచ్చే సీజన్ వ్యాధుల పట్ల రైతులందరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పశు వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు రైతులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని పేర్కొన్నారు. పశువులకు ఇచ్చే వ్యాక్సిన్ సకాలంలో ఇప్పించి వ్యాధుల బారిన పడకుండా రైతులు జాగ్రత్త వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింగం గౌడ్, డైరెక్టర్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జలగం ప్రవీణ్ కుమార్, భరత్ గౌడ్, శంకర్, రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులకు పాల్గొన్నారు.



# ఆర్ అండ్ ఆర్ కాలనీలో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు

**-రోడ్డు,కాల్వల మళ్ళింపు పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి**

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**



రామగిరి ప్రభాతవార్త:

సింగరేణికి సంబంధించి లద్నాపూర్ ఆర్ ఆర్ కాలనీలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగిరి మండలంలోని సింగరేణి ఓపెన్ కాస్ట్ మైనింగ్ 2, లద్నాపూర్, రాజాపూర్ గ్రామాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, లద్నాపూర్ గ్రామంలో ఉన్న ఇండ్ల క్రింద ఉన్న 88 ఎకరాల భూమిని సైతం తప్పనిసరిగా సింగరేణి కు అప్పగించాల్సి ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. లద్నాపూర్ గ్రామ ఆర్ అండ్ ఆర్ కాలనీ వద్ద అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రోడ్డు మళ్లింపు, నీటి పారుదల శాఖ కాల్వల మళ్ళింపు చేసేందుకు అవసరమైన ప్రతిపాదనలను సంబంధిత శాఖ అధికారులు సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. లద్నాపూర్ గ్రామంలోని శ్రీరాముని ఆలయంలో రాబోయే శ్రీరామనవమి వేడుకల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని, త్రాగునీటి సమస్య లేకుండా సింగరేణి అధికారులు చూసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. డిసెంబర్ 4, 2024 నాడు వచ్చిన స్వల్ప భూకంపం వల్ల పెద్దపల్లి మంథని రోడ్డు, కాల్వలో చిన్న క్రాక్స్ ఏర్పడ్డాయని, వీటిని సరి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, సింగరేణి ఆర్జి 3. జిఎం సుధాకర్ రావు, ఈఈ ఆర్ అండ్‌బి భావ్ సింగ్, రామగిరి తహసిల్దార్ సుమన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సులభతర విద్యా బోధన అందించుటకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్

**నేటి నుండి జిల్లాలోని 21 ప్రాథమిక పాఠశాలలో ఏఐ ద్వారా విద్య బోధన ప్రారంభం**

**జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ కృత్రిమ మేధను వినియోగిస్తూ సులభతరంగా విద్యార్థులకు విద్యాబోధన అందిస్తు న్నట్లు జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ తెలిపారు. శనివారం జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ గ్రామంలో మండల పరిషత్ ఉన్నత ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (కృత్రిమ మేధ) తో విద్య బోధన ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కంప్యూటర్ లో చేస్తున్న తెలుగు, ఆంగ్లానికి సంబంధించిన ప్రమాణాలను పరిశీలించారు. గణితంలో సంఖ్యా భావాలు, కూడికలు, తీసివేతలు, గుణకారాలు బాగా హారాలు, తెలుగులో విద్యార్థులు చేస్తున్న ప్రమా ణాలను కలెక్టర్ పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చు కునేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో ప్రభుత్వ పాఠశాలలో విద్య బోధన చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. అందులో భాగంగా పైలెట్ ప్రాజెక్టు కింద ఈరోజు జగిత్యాల జిల్లా వ్యాప్తంగా 21 ప్రభుత్వ పాఠశాలలో ఏఐ సహకారంతో వర్చువల్ రియాల్టీ విధానములో పాఠాలు చెప్పేలా ప్రారంభించుకున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 3 నుండి 5 తరగతి విద్యార్థులకు కనీస విద్య ప్రమాణాలు, అభ్యాసన సామర్థ్యాలను పెంచే లక్ష్యంగా ఏఐ ద్వారా బోధిస్తున్నట్లు తెలిపారు. దీనిపై ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులకు శిక్షణ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటికే ఆరు జిల్లాల్లో పైలెట్ ప్రాజెక్టుగా కార్యక్రమాన్ని ప్రారంభించగా అక్కడ మంచి ఫలితాలు ఇచ్చినందున రాష్ట్రంలోని మిగతా జిల్లాలతో పాటు జగిత్యాల జిల్లాలో కూడా ఈరోజు నుండి అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధు సుధన్, జిల్లా విద్యాశాఖ అధికారి రాము, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కెసిఆర్‌పై అక్కసుతో కాళేశ్వరంను ఎడారిలా మారుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



రైతులకు జీవధార కాళేశ్వరం ప్రాజెక్టు అని, అలాంటి కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు అబద్ధపు ప్రచారాలు చేస్తూమాజీ సిఎం కెసిఆర్‌పై అక్కసుతో ఎడారిలా మారుస్తుందని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దుర్మార్గమైన పాలన రాష్ట్రంలో కొనసాగుతుందని, కనీసం తాగేందుకు నీరు కూడా కరువైందన్నారు. రైతులకు సాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని, ఇప్పుడు పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు చిన్న ఆనకట్ట కాదని, 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 సబ్ స్టేషన్‌లు, 21 పంపుహౌస్‌లు, 200కిమీ సొరంగాలు, 1530కిమీ పొడవు కాలువ, 141 టిఎంసిల స్టోరేజ్ అని వివరించారు. ఈ నెల 17 నుండి 22 తేదీ వరకు కాళేశ్వరం ప్రాజెక్టు అభివృద్ధి కోసం మహా పాదయాత్ర చేపట్టబోతున్నామని అన్నారు. గోదావరిఖనిలోని గోదారిబ్రిడ్జి నుండి మొదలయ్యే పాదయాత్ర ఎరవెల్లి ఫామ్ హౌస్ వరకు 180 కిలోమీటర్లు కొనసాగుతుందని తెలిపారు. ఈ పాదయాత్రలో మంథని, రామగుండం, పెద్దపల్లి నియోజకవర్గాల బిఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, మూల విజయ రెడ్డి, రవీందర్, గోపు ఐలయ్య యాదవ్, నారాయదాస్ మారుతి, పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్, ముల్కాల కొమురయ్య తదితరులున్నారు.

# వీర్నపల్లి గ్రంధాలయనికి పుస్తకాల వితరణ

వీర్నపల్లి ప్రభాత వార్త:

మండలంలోని గ్రంధాలయ నిర్వహణ కొరకు వీర్నపల్లి మండల కేంద్రంలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపయోగపడే కాంపిటేటివ్ పుస్తకాల వితరణ చేసిన బి.యన్ రావు ఫౌండేషన్ వీర్నపల్లి గ్రంథాలయానికి సివిల్స్ కు సంబంధించిన బుక్స్ ని వితరణ చేయడం జరిగింది ఈ సందర్భంగా బి.యన్ రావు మాట్లాడుతూ ఉత్తర తెలంగాణలోని అన్ని గ్రంథాలయాలకి తమ బి ఎన్ రావు పౌండషన్ ద్వారా బుక్స్ పంపిణీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా మారుమూల ప్రాంతమైన వీర్నపల్లి మండలంలో ఉన్న యువతి యువకులకు ఉద్యోగ ప్రయత్నంలో సహాయపడే కాంపిటేటివ్ బుక్స్ ని అందించడం జరిగిందని గ్రంథాలయ అభివృద్ధి ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు మారుమూల మండలమైన వీర్నపల్లిలో లైబ్రరీ ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. చదువుకున్న ప్రతి ఒక్క పౌరుడు సమయాన్ని వృధా చేయ కుండా గ్రంథాలయాన్ని ఉపయోగిం చుకుంటూ జీవితంలో గొప్ప లక్ష్యాలు సాధించాలని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో సేస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం, ఏఎంసీ చైర్మన్ లకావత్ రాములు నాయక్, వైస్ చైర్మన్ లెంకల లక్ష్మణ్, వీర్నపల్లి మాజీ సర్పంచ్ పాటి దినకర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూత శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంగు తిరుపతి, వీర్నపల్లి మండల బి సి సంఘం అధ్యక్షులు పర్మాల మల్లేశం, మండల భాజపా ఉపాధ్య క్షులు మాడుగుల లింబాద్రి, భాజపా మండల ప్రధాన కార్యదర్శి పిట్ల నాగరాజు, మండల తాసిల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడిఓ వాజిద్, ఎం ఇ ఓ తుమ్మ శ్రీనివాస్, పంచాయతీ సెక్రెటరీ తిరుపతి, పిట్ల ఖాజీబాబు, నగేష్ మహిపాల్, తదితరులు ఉన్నారు.



# 909 సర్వే నంబర్‌లో రిజిస్ట్రేషన్‌కు ప్రభుత్వం అనుమతి



జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హస్నుల్తానాబాద్ ప్రభాతవాస్తుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని గాంధీనగర్ లో గల సర్వే నెంబర్ 909 లో రిజిస్ట్రేషన్ చేయుటకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ శ్రీ కోయ హర్ష పేర్కొన్నారు. సర్వే నెంబర్ 909 లో మొత్తం 15 ఎకరాల 19 గుంటల భూమి ఉందని, వీటిలో 1 ఎకరం 13 గుంటల భూమి మాత్రమే రోడ్ల క్రింద ఉందని, మిగిలింది పట్టా భూమి అని తెలిపారు. సబ్ రిజిస్టర్ కార్యాలయంలో, సిసిఏ రికార్డులు కూడా వీటిని ధ్రువీకరిస్తున్నాయని అన్నారు. సర్వే నెంబర్ 909/1, 909/2, 909/అ క్రింద ఉన్న భూమి పట్టా భూమి అని ధృవీకరించామని, ఈ భూమిని రిజిస్ట్రేషన్ చేయరాదని ఎక్కడ లేదని, పట్టా భూమికి రిజిస్ట్రేషన్లు చేయాలని పలు విజ్ఞప్తులు రాగా రిజిస్ట్రేషన్ చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని అన్నారు. సర్వే నెంబర్ 909 లో గల రొడ్డు కు ఉన్న 1 ఎకరం 13 గుంటల భూమి రిజిస్ట్రేషన్ చేయరాదని, సర్వే నెంబర్ 909/1, 909/2, 909/అ క్రింద ఉన్న భూమి పట్టా భూమి రిజిస్ట్రేషన్ చేయుటకు ఎటువంటి ఆటంకాలు లేవని కలెక్టర్ తెలిపారు. సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధి లో సర్వే నెంబర్ 909/1, 909/2, 909/అ లలో రిజిస్ట్రేషన్ చేయవచ్చని, మెయిన్ సర్వే నెంబర్ 909 లో మాత్రం రిజిస్ట్రేషన్ చేయడానికి వీలు లేదని కలెక్టర్ పేర్కొన్నారు.

# మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచారం కల్పించాలి

**-అదనపు కలెక్టర్ డి.వేణు**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

జిల్లాలో మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచారం కల్పించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్‌డిపిఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాధక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు. అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, డ్రగ్స్, మాదకద్రవ్యాల నియంత్రణ కోసం జిల్లా నార్కోటిక్ సమావేశంలో పాల్గొనే ప్రతి శాఖ ప్రత్యేక కార్యచరణ రూపొందించుకొని అమలు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, మోడల్ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో డ్రగ్స్, మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై వైద్య అధికారులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన వివరిస్తూనే సమాంతరంగా వాటి నియంత్రణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలనీ వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. గోదావరిఖని ఆసుపత్రిలో 10 పడకల డీ అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, అవసరమైన వారికి ఇక్కడ చికిత్స అందించాలని అదనపు కలెక్టర్ సూచించారు. అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. జిల్లా లోని ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని అదనపు కలెక్టర్ డ్రగ్ ఇన్స్ పెక్టర్ కు సూచించారు. చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బ తింటుందని, ఆలోచనా విధానం, ఆలోచనా శక్తి నశిస్తాయని అన్నారు. భావితరాలు మాదక ద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియ జేయాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, పెద్దపల్లి ఏసిపి జి. క్రిష్ణ కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రకాష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# పదో తరగతి బాలికలందరికీ సైకిళ్లు పంపిణీ చేస్తాం

## హాస్టళ్లలో బాలికలకు సదుపాయాలు కల్పిస్తాం

## ఆడపిల్లల కోసం కేంద్రం అనేక సంక్షేమ పథకాలు

## కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్

కరీంనగర్,ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతూ సైకిల్ అవసరం ఉన్న బాలికలు అందరికీ సైకిళ్లను అందిస్తామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమం ద్వారా వందమంది ప్రభుత్వ పాఠశాల బాలికలకు సైకిళ్లను అందజేశారు. కరీంనగర్ లోని టీఎన్జీవో ఫంక్షన్ హాల్లో శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హాజరయ్యారు. బాలికలకు సైకిల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బేటి బచావో బేటి పడావో కార్యక్రమం ప్రారంభించి 10 సంవత్సరాలు అవుతున్న నేపథ్యంలో సైకిల్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఆడపిల్లలు భారం కాదని కుటుంబానికి, సమాజానికి భరోసా అని అన్నారు. ఆడపిల్ల పుట్టినప్పటి నుండి వివాహం అయ్యే వరకు కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. కిశోర శక్తి, భేటీ బచావో భేటీ పడావో, జన్మోత్సవ్, ముద్ర యోజన వంటి పథకాల ద్వారా ఆడపిల్లలకు అనేక సంక్షేమ పథకాలను కేంద్ర ప్రభుత్వం అందించిందని తెలిపారు. ఆడపిల్ల ఉన్న ఇల్లు పండగ వాతావరణంలో ఉంటుందని అన్నారు. రాబోయే విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివే ఆడపిల్లలకు సైకిల్ అందిస్తామని తెలిపారు. బాలికల హాస్టల్ లో వాషింగ్ మిషన్ వంటి ఉపకరణాలు అందిస్తామన్నారు. భేటీ బచావో బేటి పడావో లక్ష్యాన్ని నెరవేర్చే దిశగా అధికారులు ముందుకు వెళ్లాలని సూచించారు. అంతకుముందు ఇక్కడ పలు శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ బేటి బచావో బేటి పడావో పథకంలో భాగంగా పాఠశాలకు దూరంగా ఉండి సైకిల్ లేని వారిని గుర్తించి వంద మందికి సైకిల్ అందజేస్తున్నామని అన్నారు. ఇందులో 30 సైకిళ్లను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అందజేసిందని అన్నారు. జిల్లాలో స్నేహిత కార్యక్రమం ద్వారా కెరియర్ గైడెన్స్, పర్సనాలిటీ డెవలప్మెంట్, సంక్షేమ పథకాలపై బాలికలకు అవగాహన వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. అంధుల పాఠశాలలో వాషింగ్ మిషన్లు అందించామని తెలిపారు. జిల్లాలో పదో తరగతి మధ్యలో ఆపేసిన 110 మంది విద్యార్థులు గుర్తించి వారందరికీ పరీక్ష రాయించామని, 90 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. మహిళా సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం సభ నిర్వహిస్తున్నామని అన్నారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ ఆడపిల్లల స్వీయ రక్షణకు పోలీస్ శాఖ తరఫున అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఆడపిల్లలకు విద్య ఎంతో అవసరమని, చదువుతో బాలికలు తమ లక్ష్యాన్ని నెరవేర్చుకోవచ్చని సూచించారు. ఈ సందర్భంగా బాలికలు ప్రదర్శించిన నాటకాలు, నృత్యాలు ఆలపించిన గేయాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ మెంబర్ శోభారాణి, జిల్లా సంక్షేమ అధికారి సబిత, ఎస్బిఐ ఏజిఎం ఎస్.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.





## ఏ.ఐ కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

సబ్జెక్టుల్లో వెనుకబడిన 3,4,5 తరగతుల విద్యార్థుల కోసం పాఠశాల విద్యా శాఖ ప్రవేశ పెట్టిన ఏఐ కంప్యూటర్ ల్యాబ్ కొత్తపల్లి మండలం ఆసిఫ్ నగర్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శనివారం ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన పలు పాఠశాలల్లో ఈ ల్యాబ్ లు శనివారం ప్రారంభం కాగా కరీంనగర్ జిల్లాలో 18 పాఠశాలల్లో ఏఐ కంప్యూటర్ ల్యాబ్ లు ప్రారంభమయ్యాయి. ఆసిఫ్ నగర్ లో ల్యాబ్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలు ఒకే చోట ఉన్న జిల్లాలోని 18 స్కూళ్లను కంప్యూటర్ ల్యాబ్ ల ప్రారంభానికి ఎంపిక చేశామని తెలిపారు. తెలుగు, ఇంగ్లీష్, గణితంలో వెనుకబడిన విద్యార్థులకు ఈ టెక్నాలజీ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. అందులో ఉన్న విషయపరిజ్ఞానం వల్ల విద్యార్థులకు చక్కటి అవగాహన వస్తుందనీ తెలిపారు. తక్కువ సమయంలో ప్రాక్టికల్ గా విద్యార్థులు విషయాన్ని నేర్చుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఏఐ టెక్నాలజీ ద్వారా విద్యార్థుల పరిజ్ఞానాన్ని అంచనా వేసి సాఫ్ట్ వేర్ బోధన అంశాలను నేర్పుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్ధన్, కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ఎంఈఓ ఆనందం, ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, ఆంజనేయులు పాల్గొన్నారు.





## విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి

### -- ఎస్ఐ వినోద్ కుమార్

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

విద్యార్థులు విద్యను అభ్యసించే సమయంలో క్రమశిక్షణతో ఎదగాలని హుజురాబాద్ ఎక్సైజ్ ఎస్ఐ తమ్మిశెట్టి వినోద్ కుమార్ అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణంలోని న్యూ కాకతీయ హైస్కూల్ లో మాదక ద్రవ్యాల నిర్మూలన పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి మత్తు పదార్థాలకు బానిస కాకూడదని అన్నారు. చెడు వ్యసనాలకు, అలవాట్లకు బానిసైతే జీవితం నాశనం అయిపోతుందని అన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఎవరైనా ఒత్తిడి చేసిన నో చెప్పాలని అన్నారు. విద్యార్థులు మత్తుకు బానిసైతే జీవితం నాశనం అవడమే కాకుండా శిక్షార్హులవుతారని అన్నారు. మంచి వాతావరణంలో తమ విద్యాభ్యాసాన్ని పూర్తి చేసి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ బి. జుమ్ లాల్, కరస్పాండెంట్ రాజ్ కుమార్, గోపాల్ ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ ముకుంద రెడ్డి, కానిస్టేబుళ్లు సంతోష్, స్రవంతి పాల్గొన్నారు.




## ఆలయ కమిటీ అధ్యక్షునిగా దీకొండ భూమేష్

సుల్తానాబాద్ ప్రభాతవా

మండలంలోని ఐత్రాజ్ పల్లి లోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం ఎన్నికలను శనివారం నిర్వహించారు. దేవాలయ కమిటీ అధ్యక్షునిగా మాజీ ఎంపీటీసీ దీకొండ భూమేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా ఎర్రం సంతోష్ రెడ్డి సెక్రటరీగా గుజ్జేటి వెంకన్న, కోశాధికారిగా దాసరి రాజిరెడ్డి, ప్రచారకర్తగా మద్దీ సాయి కిషోర్ లను ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన దీకొండ భూమేష్ ను పలువురు ఘనంగా సన్మానించారు



# కరీంనగర్ వార్త

## ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొని ఒకరి మృతి

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

రామడుగు మండలం వెదిరా గ్రామానికి చెందిన వ్యక్తి పని నిమిత్తం కరీంనగర్ కు వస్తుండగా శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కొత్తపల్లి పోలీసుల కథనం మేరకు వేదిర గ్రామానికి చెందిన మల్యాల సత్తయ్య 55 శుక్రవారం రాత్రి కరీంనగర్ కు బయలుదేరాడు. అర్ధరాత్రి 12 గంటల ప్రాంతంలో ఎదురుగా వచ్చిన మరో ద్విచక్ర వాహనం సత్తయ్య వాహనాన్ని ఢీకొట్టడంతో తలకు తీవ్ర గాయాలు అక్కడికక్కడే మృతి చెందాడు. అటుగా వచ్చిన వెదిర గ్రామస్తులు చూసి కుటుంబ సభ్యులకు పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పంచనామా నిర్వహించి మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించారు. మృతుని భార్య రేణుక ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై సాంబమూర్తి తెలిపారు.

## కుక్కను తప్పించబోయి... చెట్టుకు ఢీ కొట్టి... చికిత్స పొందుతూ మృతి

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

కరీంనగర్ రూరల్ మండలం తెగలగుట్టపల్లి వద్ద ద్విచక్ర వాహనంపై వెళ్తున్న యువకుడు అడ్డుగా వచ్చిన కుక్కను తప్పించబోయి చెట్టుకు ఢీ కొట్టి చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. రూరల్ పోలీసుల కథనం మేరకు ఉత్తరప్రదేశ్ కు చెందిన రాజేష్ గుప్తా (28) కార్పెంటర్ పని చేసుకునేందుకు కరీంనగర్ కు వచ్చి అశోక్ నగర్ లో స్థిరపడ్డాడు. వల్లం పహాడ్ గ్రామంలో కార్పెంటర్ పని నిమిత్తం ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా శుక్రవారం మధ్యాహ్నం టిఆర్ఎస్ భవన్ సమీపంలో ఎదురుగా కుక్క అడ్డుగా రావడంతో దాన్ని తప్పించబోయి రోడ్డు పక్కన ఉన్న చెట్టుకు ఢీ కొట్టాడు. ఈ ఘటనలో రాజేష్ తలకు తీవ్ర గాయాలు కాగా స్థానికుల సమాచారంతో పోలీసులు చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. మృతుని సోదరుడు శిలావత్ గుప్తా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ తెలిపారు.

## బాటసారుల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు

చిగురుమామిడి,ప్రభాత వార్త:

బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో శనివారం రోజున చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని కొండాపూర్ గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి ఎమ్ నిరంజన్ రెడ్డి అన్నారు. వీరు మాట్లాడుతూ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం ఆధ్వర్యంలో కొండాపూర్ ఎక్స్ రోడ్డు బస్టాండ్ వద్ద కరీంనగర్ నుండి హుస్నాబాద్ రోడ్డులో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శి అమృతవర్షిణి తో కలిసి గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి ఎమ్.నిరంజన్ రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వేసవి కాలం అవ్వడంతో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం సంతోషం అని అన్నారు. బాటసారులు, వాహనదారులు ఇట్టి చలివేంద్రాన్ని సద్వినియోగపరుచుకోవాలని సూచించారు. ఎండల తీవ్రత పెరిగిందని, ప్రజలు బయటకు వెళ్లేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలని, వడదెబ్బకు గురి అవ్వకుండా ప్రజలు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ..

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:**

ఇప్పటి ఆధునిక సమాజంలో నిత్యం పెరిగిపోతున్న వాతవారణ కాలుష్యం, మోతాదుకు మించి వాడుతున్న ఫర్టీజర్, ఫెస్టిసైడ్ల వల్ల కంటి సమస్య రావడం అధికంగా ఉంటుంది. కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం వావిలా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిదిలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం అధేశానుసారం గత నెలలో ఆర్‌బిఎస్‌కె టీం ద్వారా అన్ని పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించగా, శనివారం 55మంది విద్యార్థులకు కంటి దృష్టిలోపం ఉన్న వారిని గుర్తించి, జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యాధికారి ఆధేశానుసారం వైధ్యాధికారి డాక్టర్ రాజేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని మైనార్టీ పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలోని విద్యార్థులకు ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి హేమలత చేతుల మీదుగా కంటి అద్దాలను పంపిణీ చేసారు. అనంతరం విద్యార్థులకు వైద్యులు డాక్టర్ రాజేష్, డాక్టర్ మొగిలి కంటి సంరక్షణ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. వైద్యులు డాక్టర్ చందన, హెల్త్ ఎడ్యూకేటర్ మోహన్‌రెడ్డిలు మాట్లాడుతూ విద్యార్థులు పౌష్టికాహారం, వ్యక్తిగత పరిశుభ్రత, సీజనల్ వ్యాదులు, రక్తహీనత, వంటి వాటి గుఇర్తంచి విద్యార్థులకు అవగాహన కల్పించారు. మంచి పౌషకాహారం, పండ్లు, పాలు, గుడ్లు, చేపలు, ఆకుకూరలు, తీసుకున్నట్లయితే ఆరోగ్యం బాగుంటుందని వారు సూచించారు. ఈ వేసవి కాలంలో ఎక్కువగా సంబవించి వడదెబ్బకు గురై అవకాశాలు ఎక్కువగా ఉందని వాటి లక్షణాలు, తీసుకువల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్‌సూపర్‌వైజర్ అరుణ, సదానందం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నదియా ఫార్నాజ్, ఆర్‌బిఎస్‌కె వైద్య సిబ్బంది, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, ఆశాకార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.



# వరి పంట పొలాల పరిశీలన

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**

బోయినిపల్లి మండలంలోని కోరెం గ్రామంలో శనివారం రైతులు సాగు చేస్తున్న వరి పంట పొలాలను మండల వ్యవసాయ అధికారిని ప్రణీత, ఏఈవో కోరెం లక్ష్మణ్ లు పరిశీలించి రైతులకు తగు సూచనలు చేశారు.



యాసంగి వరిలో అగ్గి తెగులు, ఆకుపై గోధుమ రంగు తెగులును గమనించారు. అగ్గి తెగులు సోకిన పంట పొలాల్లో తాత్కాలికంగా యూరియా వేయడం ఆపివేయాలని, తరువాత ఈ తెగులు నివారణకు ఐసోప్రోతయోలిన్ 300 మి.లీ. మందును ఎకరాకు పిచికారి చేయాలని అన్నారు. ఒకవేళ అగ్గి తెగులు ఉధృతి ఎక్కువగా ఉన్నచో టెబుకోనజోల్+ ట్రైఫ్లాక్సిస్ట్రోబిన్ 0.4 గ్రాముల లేదా పికాక్సీ స్ట్రోబిన్+ ట్రై సైక్లోజల్ 400 ఎంఎల్ మందుని ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని పేర్కొన్నారు. అదే విధంగా గింజ మచ్చ తెగులు గమనించినట్లయితే ప్రోపికొనజోల్ 200 ఎంఎల్ మందుని ఎకరాకు పిచికారి చేసుకోవాలని తెలిపారు. ఈ క్షేత్ర సందర్శనలో రైతులు పాల్గొన్నారు.

# నేరేళ్ళ గ్రామ రైతులకు సురక్షితమైన పురుగు మందుల వాడకంపై శిక్షణ

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ మండలం నేరేళ్ళ గ్రామంలో డబ్ల్యూడబ్ల్యూఎఫ్ వారి ఆర్థిక సహకారంతో శనివారం నవక్రాంతి ఉత్పత్తి దారుల సంస్థ వారి ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. బిసిఐ ప్రాజెక్ట్ సిబ్బంది కాంచం అనిల్ మాట్లాడుతూ... మానవ ఆరోగ్యం, పర్యావరణంపై అత్యంత విషపూరిత పురుగుమందుల(హెచ్‌హెచ్‌పిపాన్ గ్రూప్ జి 3) యొక్క హానికరమైన ప్రభావాలను కలిగి ఉంటుందని అన్నారు. ఈ పురుగు మందులు దీర్ఘకాలంలో క్యాన్సర్, జన్యు సమస్యలు, హార్మోన్ల సమస్యలకు కారణమవుతాయని ఆయన వివరించారు. పర్యావరణం పై తీవ్రమైన ప్రతికూల ప్రభావాన్ని చూపి పక్షులు, జలచరాలు, జంతువులకు ముప్పు వాటిల్లుతుందని రైతులకు తెలిపారు. ఈ పురుగు మందులను పూర్తిగా ఆపివేయమని పేర్కొన్నారు. కాక్టైల్ మందులు వాడొద్దని, కాంబినేషన్ మందులు వాడాలని గ్రామ రైతులతో కలిసి ర్యాలీ చేస్తూ నినాదాలు " రైతు అన్న మేలుకో ఆరోగ్యాన్ని కాపాడుకో " వాడుదాం... వాడుదాం సేంద్రీయ ఎరువులను వాడుదాం... కాక్టైల్ మందులు వద్దన్నా.. కాంబినేషన్ మందులే వాడాలి రైతన్న అంటూ నినాదాలు చేసి బైక్ ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీఐ క్షేత్ర సిబ్బంది కంచం అనిల్, రాజేందర్, రాకేష్, సతీష్, నేరేళ్ళ గ్రామ రైతులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు సర్వం సిద్ధం

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ పట్టణంలోని స్థానిక హైస్కూల్ క్రీడా మైదానంలో ఆదివారం నుండి ఎనిమిదవ సీనియర్ తెలంగాణ రాష్ట్రస్థాయి మెన్ హాకీ ఛాంపియన్ షిప్ పోటీలకు హుజురాబాద్ హాకీ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు



పూర్తి చేసినట్లు హుజురాబాద్ టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ తోట రాజేంద్ర ప్రసాద్, అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్ తెలిపారు. 16, 17, 18వ తేదీలలో టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు, ఈ టోర్నమెంట్ కి రాష్ట్రంలోని 10 ఉమ్మడి జిల్లాల జట్లు పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి బిసి సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు వస్తున్నట్లు తెలిపారు.

**-- జెర్సీల ఆవిష్కరణ...**

8 వ తెలంగాణ హాకీ మెన్ ఛాంపియన్ షిప్ టోర్నమెంట్ లో పాల్గొనే కరీంనగర్ జట్టు క్రీడాకారులకు జిల్లా అసోసియేషన్ సెక్రటరీ సర్దార్ సురేందర్ సింగ్ జెర్సీలు ఆవిష్కరించి క్రీడాకారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈ టోర్నమెంట్ లో కరీంనగర్ జట్టు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి టోర్నమెంట్ విజేతగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ జాయింట్ సెక్రెటరీ కళ్యాణి సర్దార్, కరీంనగర్ జిల్లా హాకీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బండ శ్రీనివాస్, హుజురాబాద్ క్లబ్ సెక్రటరీ గంగిశెట్టి ఉమా మహేశ్వర్, హుజురాబాద్ హాకీ క్లబ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ వేముల రవికుమార్, సీనియర్ క్రీడాకారులు లక్ష్మీ నారాయణ, గుడ్డేలుగుల సమ్మయ్య, చింత శ్రీనివాస్, మోటం రవీందర్, భూసారపు శంకర్, టి. శ్రీనివాస్, సాయి కృష్ణ, రాజేష్, తిరుపతి, శ్యామ్, విక్రమ్, రాజేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు



# హుజురాబాద్ లో ఘనంగా కాన్షీరాం జయంతి వేడుకలు

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ పట్టణంలోని సిర్సపల్లి క్రాస్ రోడ్ వద్ద ధర్మసమాజ్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం, కాన్షీరాం జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కాన్షీరాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ మండల కన్వీనర్ మంద రాజు, బిఎస్పి నాయకులు కండె తిరుపతి, సందెల వెంకన్న, ప్రజా సంఘాల నాయకులు వేల్పుల ప్రభాకర్, వేల్పుల రత్నం, తునికి సమ్మయ్య, సొల్లు బాబు, పంజాల రామ్ శంకర్ గౌడ్, సతీష్ గౌడ్, అచ్యుత్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## హుజూరాబాద్ వార్త



# కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై బిఆర్ఎస్ నాయకుల నిరసన

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:**

శనివారం హుజురాబాద్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఆందోళన కార్యక్రమం జరిపారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వారు తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక చర్యలను



ఎప్పటికప్పుడు బిఆర్ఎస్ నాయకులు శాసనసభలో ఎండ కడుతున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే సమయంలో మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి ప్రభుత్వ తప్పులను ఎత్తిచూపుతున్న క్రమంలో కక్ష కట్టి అక్రమంగా శాసనసభ నుండి సస్పెండ్ చేశారని అన్నారు. ప్రజల పక్షాన నిలబడితే బిఆర్ఎస్ నాయకుల పై కేసులు పెడుతున్న ప్రభుత్వం ఒక అడుగు ముందుకేసి శాసనసభలో ప్రభుత్వ తప్పులను ఎత్తిచూపుతున్న జగదీశ్వర్ రెడ్డిని సస్పెండ్ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ ధమన నీతిని తెలియజేస్తుందని అన్నారు. నియంతృత్వ పోకడలు పోతున్న సిఎం రేవంత్ రెడ్డి పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరు ఇలాగే కొనసాగితే రాబోయే పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పరాభవానికి గురికాక తప్పదని అన్నారు. ఈ ఆందోళన కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, మండల అధ్యక్షులు సంఘం ఐలయ్య, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, మాజీ కౌన్సిలర్లు శ్రీనివాస్ గౌడ్, కేసిరెడ్డి లావణ్య, కుమారస్వామి, ఉమామహేశ్వర్, ముక్క రమేష్, నాయకులు ధనవర్ష రాజు, కల్లేపల్లి రోశెందర్, ఎండి. ఇమ్రాన్, కుమార స్వామి, కొండపాక శ్రీనివాస్, తులసి లక్ష్మణ మూర్తి, సారయ్య పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే పరామర్శ

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

అంతర్గాం టిటిఎస్‌లో నివాసముండే అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఇండిబెల్లి రవీందర్‌కు గత కొన్ని రోజుల క్రితం గుండెకు శాస్త్ర చికిత్స జరిగింది. ఈ మేరకు శనివారం రవీందర్‌ను రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. త్వరగా రవీందర్ కోలుకోవాలని ఆకాంక్షి ంచారు. ఆయన వెంట అంతర్గా మాజీ ఉప సర్పంచ్ శశి కుమార్, పెద్దంపేట ఎంపిటిసి కొలిపాక మనోహర్ రెడ్డి, రామగుండం పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్ తదితరులున్నారు.





# రవాణాకు అనుగుణంగా బొగ్గు నిల్వలు ఉండేలా చూడాలి

**-డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్వి.సూర్యనారాయణ**
**-బొగ్గు రవాణాపై డెరెక్టర్ సమీక్ష**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:
సిహెచ్‌పి నుండి రైల్వే రేకుల రవాణాను పెంచేందుకు, రవాణాకు అనుగుణంగా బొగ్గు నిల్వలు అందుబాటులో ఉండే విధంగా చూడాలని సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్వి. సూర్య నారాయణ అధికారులను ఆదేశించారు. సింగరేణి ఆర్జీ 2 ఏరియా ఓసిపి 3 సిహెచ్‌పి బొగ్గు రవాణాపై డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్వి.సూర్య నారాయణ జిఎం బి.వెంకటయ్యతో కలిసి సమీక్షి ంచారు. ముందుగా ఓసిపి 3 సిహెచ్‌పి నుంచి రవాణా అవుతున్న బొగ్గు నిల్వలు, యంత్రాల పని తీరు, బంకర్ సామర్థం తదితర విషయాలను అధికారులతో చర్చించి, స్వయంగా క్రషెల్ బంకర్ లోనికి వెళ్ళి యంత్రాల పని తీరును పరిశీలించారు. రవాణాకు అంతరాయం ఏర్పడ కుండా చూడాలని అధికారులకు సూచించారు. వార్షిక లక్ష్యల సాధనకు 15 రోజుల సమయం మాత్రమే ఉన్నందున అనుక్షణం అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, ఏరియా ఇంజనీర్ నరసింహారావు, ఎస్ఓటూ జిఎం ఎం.రాముడు, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, సిహెచ్‌పి ఇన్‌ఛార్జి సదానందం, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్ తదితరులున్నారు.



# ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు సహాయ ఉపకరణాల పంపిణీ

**విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శారద**

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



జిల్లాలో ప్రత్యేక అవసరాలు గల 122 మంది పిల్లలకు సహాయ ఉపకరణాలను పంపిణీ చేయడం జరిగిందని విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శారద తెలిపారు. శనివారం మండ లంలోని గర్రెపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అలింకో సంస్థ, విద్యాశాఖ సంయుక్తంగా ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు సహాయ ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యా శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శారద మాట్లాడుతూ సహాయ ఉపకరణలలో వీల్ చైర్లు, ట్రై సైకిల్లు, చెవిటి మిషన్లు రోలాటర్, టి.ఎల్.ఎమ్ కిట్లు మొదలైన ఉపకరణాలు ఉన్నాయని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష జిల్లా ఐఈ కోఆర్డినేటర్ లు కవిత, ఎండి అజీమ్ , మండల విద్యాధికారి రాజయ్య , గర్రేపల్లి ప్రధాన ఉపాధ్యాయురాలు కవిత, అన్ని మండలాల సమగ్ర శిక్ష ప్రత్యేక ఉపాధ్యాయులు, ఉపకర ణాలు పొందిన విద్యార్థులు తల్లిదండ్రులు తదిత రులు పాల్గొన్నారు.

# శ్రమదోపిడీకి గురవుతున్న నర్సరీ మహిళా కాంట్రాక్టు కార్మికులు

**తెలంగాణ కాంట్రాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్**

గోదావరిఖని, ప్రభాతవార్త:
సింగరేణి కోల్ బెల్ట్ ఏరియా వ్యాప్తంగా నర్సరీలలో పనిచేస్తున్న మహిళా కాంట్రాక్టు కార్మికులు సరైన వేతనాలు లేక చాలీచాలని జీతాలతో శ్రమ దోపిడీకి గురవుతూ కాలం వెల్లదీస్తున్నారని, మహిళా కాంట్రాక్టు కార్మికులకు జీవో ప్రకారం వేతనాలు ఇవ్వాలని తెలంగాణ కాంట్రాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సింగరేణిలో కాలుష్యాన్ని నివారించేందుకు మొక్కలను సాగు చేస్తూ ఎంతో కృషి చేస్తున్న మహిళా కాంట్రాక్టు కార్మికుల పట్ల యాజమాన్యం చిన్న చూపు చూస్తుందని అన్నారు. నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటున్న నేపథ్యంలో చాలీచాలని వేతనాలతో కుటుంబ పోషణ, పిల్లల చదువులకు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మహిళా కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై గతంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ దృష్టికి తీసుకుపోయామని, వెంటనే దీనిపై సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం నాయక్‌తో,



అధికారులతో మాట్లాడి జీవో ప్రకారం వేతనాలు అందించేందుకు సర్క్యూలర్ కూడా జారీ చేయించారని తెలిపారు. జీవో ప్రకారం వేతనాలు చెల్లించాలని సర్క్యూలర్ జారీ చేసినప్పటికీ అమలుకు నోచుకోవడం లేదని, ఇప్పటికైనా విడుదల సర్క్యూలర్‌ను అమలు చేసి, మహిళా కాంట్రాక్టు కార్మికులకు జీవో ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

## పురస్కారం అందుకున్న కుందూరు బుచ్చిరెడ్డి

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖనికి చెందిన కుందూరు బుచ్చిరెడ్డి ఉగాది కల ఉత్సవ పురస్కారం అందుకున్నాడు. తార ఆర్ట్స్ అకాడమీ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో శనివారం అఖిల భారత ఉగాది కల ఉత్సవ్ పురస్కారాలను అందజేశారు. మధ్యప్రదేశ్ ప్రభుత్వ మున్సిపల్ పరిపాలనా శాఖ కమిషనర్ పరికిపండ్ల నరహరి, సినీ నటుడు సుమన్ చేతుల మీదుగా పురస్కారాలు ఈ అవార్డును బుచ్చిరెడ్డి అందుకున్నారు. కోవిడ్, రెస్క్యూలో సింగరేణికి ప్రత్యేక పరిస్థితుల్లో సేవలందించినందుకు గాను ఈ వార్డును ఆయన అందజేసినట్లు తారా ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షుడు రాజేష్ తెలిపారు. తనకు ఈ అవార్డు అందజేసినందుకు తారా ఆర్ట్స్ అకాడమీకి బుచ్చిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## ఆలయ కమిటీ అధ్యక్షునిగా దీకొండ భూమేష్

సుల్తానాబాద్ ప్రభాతవార్త:
మండలంలోని ఐత్రాజ్ పల్లి లోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం ఎన్నికలను శనివారం నిర్వహించారు. దేవాలయ కమిటీ అధ్యక్షునిగా మాజీ ఎంపిటీసీ దీకొండ భూమేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా ఎర్రం సంతోష్ రెడ్డి సెక్రటరీగా గుజ్జేటి వెంకన్న, కోశాధికారిగా దాసరి రాజిరెడ్డి, ప్రచారకర్తగా మద్ది సాయి కిషోర్ లను ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన దీకొండ భూమేష్ ను పలువురు ఘనంగా సన్మానించారు

## గౌడ సంఘం ఆధ్వర్యంలో మంత్రులకు పాలాభిషేకం

సుల్తానాబాద్ ప్రభాతవార్త:
సుల్తానాబాద్ గౌడ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని సర్వాయి పాపన్న విగ్రహం వద్ద శనివారం గౌడ సంఘం ఆధ్వర్యంలో మంత్రులకు పాలాభిషేకం చేశారు. నెక్లెస్ రోడ్డులో ఉన్న నీరా కేఫ్ టూరి జం శాఖ పరిధి నుండి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చొరవతో టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తో మాట్లాడి చర్చలు జరిపి నీరా కేఫ్ భవనాన్ని తెలంగాణ కల్లుగీత ఆర్థిక సహకార సంస్థకు బదిలీ చేసిన సందర్భంగా మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, గ్రంధాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సుదీర్ఘకాలం నుండి కొన సాగుతున్న నీరా కేఫ్ టూరిజం నుండి టాడి టాపర్ ఫెడరేషన్ కి బదిలీ అంశం ఒప్పందం పూర్తి అవడంతో గౌడ సంఘం కులస్తులు హర్షం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులకు, అన్నయ్య గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్, గౌడ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు, కుల సంఘం నాయకులు ,గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు



# పెద్దపల్లి వార్త

## ఇంటర్ పరీక్షలకు 93.6 శాతం విద్యార్థులు హాజరు

**-ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:
జిల్లాలో శనివారం జరిగిన ఇంటర్ రెండవ సంవత్సరం పరీక్షకు 93.6 శాతం విద్యార్థులు హాజరు కావడం జరిగిందని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ రెండవ సంవత్సరం మ్యాథ్స్ 2బి, జువాలజీ, హిస్టరీ 2 పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని, ఈ పరీక్షకు 3895 మంది విద్యార్థులు కావాల్సి ఉండగా, 3647 మంది హాజరు కాగా, 248 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని,93.6 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని తెలిపారు.

## పిపిఈ కిట్స్ తప్పక ధరించాలి

**అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీ**

గోదావరిఖని, ప్రభాతవార్త:



పారిశుధ్య కార్మికులు తప్పనిసరిగా పిపిఈ కిట్స్ ధరించాలని అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీ అన్నారు. గురువారం అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీ ఎన్టీపీసీలోని ఈడీసి ఆడిటోరియంలో రామగుండం నగరపాలక సంస్థలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు వస్తువులు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీ మాట్లాడుతూ, స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా సర్వేక్షణ్ క్యాటగిరి వారిగా మార్కులను వివరించారు. పారిశుధ్య కార్మికులు తప్పనిసరిగా పిపిఈ కిట్స్ ధరించాలని, పిపిఈ కిట్స్ ధరించకపోవడం వల్ల కలిగే నష్టాలు, అనర్థాలను అదనపు కలెక్టర్ వివరించారు. అనంతరం అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ పారిశుధ్య కార్మికులకు అవసరమైన వస్తువులు, చీరలు, టవల్స్ ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామగుండం కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి, ఈఈ రామన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కళ్ళద్దాలను పంపిణి చేసిన డిఎంహెచ్ఓ

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



మండలంలోని గర్రెపల్లి లో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో శనివారం విద్యార్థులకు కళ్ళ అద్దాలను పెద్దపల్లి జిల్లా వైద్యాధికారిణి అన్న ప్రసన్న కుమారి పంపిణీ చేశారు. జిల్లాలో రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్ర మము ద్వారా వివిధ పాఠశాలలలో విద్యార్థులకు కంటి సమస్యలు న్న 1660 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 1259 మందికి కంటి అద్దాలను సిఫారసు చేయగా మొదటి విడతగా 380 కంటి అద్దాలను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమములో కిరణ్ కుమారి, ప్రోగ్రామ్ అధికారి ఆర్.బి.ఎస్.కె ,వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు

# విద్యార్థుల ఎదుగుదలకు తల్లిదండ్రుల సహకారం తప్పనిసరి

**అక్షయ లోఘనంగా గ్రాడ్యుయేట్ డే..**

**విశ్రాంత ప్రిన్సిపల్ కెప్టెన్ మధుసూదన్ రెడ్డి**



**చొప్పదండి ప్రభాతవార్త,**నేటి ఆధునిక సాంకేతిక కాలంలో విద్యార్థుల ఎదుగుదలకు ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల సహకారం తప్పనిసరిగా ఉండాలని ఎస్ ఆర్ ఆర్ డిగ్రీ పీజీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ విద్యావేత్త వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ కెప్టెన్ మధుసూదన్ రెడ్డి అన్నారు ఈ మేరకు మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలోని అక్షయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కరస్పాండెంట్ తమ్మడి కనకరాజు అధ్యక్షతన నిర్వహించిన గ్రాడ్యుయేట్ డే లో ఆయన ముఖ్య వక్తగా అతిథిగా పాల్గొని మాట్లాడారు విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను నిత్యం గమనిస్తూ ఉండాలని సూచించారు సెల్ ఫోన్లకు పిల్లలను దూరంగా ఉంచాలని టీవీ చూసినట్లయితే వార్తల వరకు మాత్రమే పిల్లలను పరిమితం చేయాలని సూచించారు విద్యార్థుల తల్లిదండ్రులు పూర్తిస్థాయిలో సహకరిస్తేనే విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగే అవకాశం ఉంటుందని అన్నారు గ్రామీణ పాఠశాల లో కార్పొరేట్ దీటుగా విద్యను అందించడం అభినందనీయమని అక్షయ పాఠశాల యాజమాన్యాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు ఈ సందర్భంగా యూకేజీ నుండి మొదటి తరగతికి వెళుతున్న విద్యార్థులకు జ్ఞాపికను అందజేసి వారిని అభినందించారు నర్సరీ నుండి యూకేజీ వరకు విద్యార్థులు ఇంగ్లీషులో మాట్లాడిన తీరును ఆయన ప్రత్యేకంగా అభినందించారు అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురుని ఆకట్టుకున్నాయి పాఠశాల కరస్పాండెంట్ తమ్మడి కనకరాజు మాట్లాడుతూ తమ గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులు కార్పొరేట్ దీటుగా విద్యను అభ్యసించాలని లక్ష్యంతోనే అక్షయ పాఠశాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టామని తెలిపారు విద్యార్థుల తల్లిదండ్రుల సంపూర్ణ సహకారంతోనే మంచి ఫలితాలను సాధిస్తున్నామని తెలిపారు ఈ సందర్భంగా డాక్టర్ కెప్టెన్ మధుసూదన్ రెడ్డి ని పాఠశాల యాజమాన్యం జ్ఞాపకతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తమ్మడి కనకరాజు పాఠశాల ప్రిన్సిపల్ తమ్మడి శ్రీమతి

# ఆధ్యాత్మిక చింతనతో మనోవికాసం కలుగుతుంది

**సంకల్ప బలముంటే విజయం బానిస అవుతుంది**

**సిద్ధార్థ 10 విద్యార్థులకు జ్ఞాన సరస్వతి ఆలయంలో ప్రత్యేక పూజలు**

**సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత దాసరి శ్రీపాల్ రెడ్డి**



**చొప్పదండి ప్రభాతవార్త,** విద్యార్థులకు ఆధ్యాత్మిక చింతన ఉంటే మనోవికాసం కలుగుతుందని సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత దాసరి శ్రీపాల్ రెడ్డి డైరెక్టర్ దాసరి స్వప్న అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో తమ విద్యాసంస్థలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమార్లు విద్యార్థులకు ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించి ఆశీర్వచనాలను అందజేసిన అనంతరం ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు ప్రతి విద్యార్థికి పదవ తరగతి చాలా కీలకమైన అంశం అని అన్నారు ప్రతి విద్యార్థి ఇప్పటినుండే నిర్దేశిత లక్ష్యాలను ఎంచుకొని ముందుకు సాగితేనే గమ్యం చేరుతామని సూచించారు పరీక్షలు అంటే భయపడద్దని సంకల్పబలంతో విజయాన్ని బానిస చేసుకోవచ్చని అన్నారు నేటి పోటీ ప్రపంచంలో ప్రతి విద్యార్థి రాణించాలంటే అన్ని అంశాలపై పట్టు సాధించాలని కోరారు ప్రత్యేక తమ సిద్ధార్థ విద్యాసంస్థలు రాష్ట్రస్థాయిలో ర్యాంకులను సాధిస్తున్నాయని అన్నారు ఈసారి కూడా పదో తరగతి వార్షిక పరీక్షలలో రాష్ట్రస్థాయిలో ప్రభంజనం సృష్టిస్తామని అన్నారు విద్యార్థులు ఏకాగ్రతతో ముందస్తు ప్రణాళికతో ఉంటే మంచి ఫలితాలను సాధించవచ్చని సూచించారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సిద్ధార్థ విద్యా సంస్థల ఉపాధ్యాయ బృందానికి విద్యార్థులకు పూజా కార్యక్రమాలను నిర్వహించి ఆశీర్వచనాలను అందజేశారు

# ఏకాగ్రత ఉంటే విద్యార్థులు లక్ష్యాలను సాధిస్తారు

**కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి**

**చొప్పదండి ప్రభాతవార్త,** విద్యార్థులకు ఏకాగ్రత ఉంటే ఉన్నత లక్ష్యాలను చేరుకోవడం సులభతరం అవుతుందని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడులను పెన్నులను పంపిణీ చేయగా వారు ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు పరీక్షల వల్ల ఎలాంటి భయానికి గురికా వద్దని సూచించారు మన పాఠశాలలో ఏ విధంగా పరీక్ష రాస్తున్నాము అదే తరహాలో వార్ష పరీక్షల్లో



కూడా పరీక్షలు రాయాలని సూచించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమళ్ళ గంగయ్య గౌడ్ మాజీ కౌన్సిలర్ కొట్టే అశోక్ మాజీ పట్టణ శాఖ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్ జిల్లా నాయకులు గుర్రం రమేష్ గౌడ్ మావురపు రాములు మేడిశంభయ్య కోలపురి శ్రీకాంత్ పలువురు పాఠశాల ఉపాధ్యాయులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# ఘనంగా కాన్సీరామ్ జయంతి వేడుకలు

**చొప్పదండి ప్రభాతవార్త,** చొప్పదండి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు పెద్దెల్లి శ్రీనివాస్, మండల అధ్యక్షులు కడారి గంగరాజు అద్వర్యంలో కాన్షీరామ్ 91 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ కాన్షీరాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో, మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్,గంగరాజు, అరవింద్,రాజలింగం, స్వామి, వెంకట స్వామి, కనకయ్య, బసవన్న, నరసన్న, మొగిలి, రాజయ్య, శివ, శేఖర్, రాజయ్య, సాగర్, ఆనంద్, శ్రీనివాస్, అనిల్, హరీష్, మల్లేశం, లచ్చయ్య, రజాక్,రామారావు, అశోక్, రిషితదితరులు పాల్గొన్నారు



# టి జి బి ఆధ్వర్యంలో డిజిటల్ లావాదేవీ లపై అవగాహన



**మల్యాల, ప్రభాతవార్త** తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో శనివారం మల్యాల మండల కేంద్రంలోని ఎస్ జి ఆర్ పాఠశాలలో విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కల్పించారు, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మొబైల్ యాప్ ద్వారా కూడా నేరుగా నూతన ఖాతాదారులు అకౌంట్ ప్రారంభించు కోవచ్చని, యూపీఐ ఏటీఎం డిజిటల్ లావాదేవీలు పై ఈ సందర్భంగా వివరించారు, అంతేకాకుండా సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలని, ఫోన్ కాల్స్ ద్వారా ఓటిపిలు అడుగుతే స్పందించవద్దని,, నేరుగా బ్యాంకు ను సంప్రదించాలన్నారు, కార్యక్రమంలో రీజినల్ బ్యాంకు ఎస్ఎండి నారాయణ మల్యాల బ్యాంక్ మేనేజర్ విశ్వప్రసాద్ సిబ్బంది రజిత దివ్య తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# చొప్పదండి వార్త

# బల్వంతపూర్ లో సీసీ రోడ్లను ప్రారంభించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

**మల్యాల, ప్రభాతవార్త**



మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద మల్యాల మండలంలో 1,02 కోట్ల నిధులతో నిర్మించిన సీసీ రోడ్ల ను శనివారం కేంద్ర సహాయ మంత్రి , కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ ప్రారంభించారు, బల్వంతపూర్ గ్రామంలో ఈ సందర్భంగా ఆయన లాంఛనంగా ప్రారంభించగా, కేంద్రమంత్రి రాక సందర్భంగా పార్టీ కార్యకర్తలతో పాటు ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు, అంతేకాకుండా ఆయన లంబాడి పల్లి, ముత్యంపేట గ్రామాలలో సందర్శించి, చత్రపతి శివాజీ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు, ఈ సందర్భంగా సంజయ్ ఆయా గ్రామాల్లో పాల్గొని పలువురు కార్యకర్తలని అభిమానుల్ని పలకరించగా, ఆయనకు పెద్ద ఎత్తున అపూర్వ స్వాగతం పలికి తమ అభిమానాన్ని చాటుకున్నారు,

# ఉపాధి ప్రదేశంలో కూలీలకు తాగునీరు అందించాలి

**మల్యాల, ప్రభాతవార్త**



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో భాగంగా పనిచేస్తున్న కూలీలకు పని ప్రదేశంలో వేసవి దృష్ట్యా నీడ నీరు ప్రథమ చికిత్స పెట్టే అందుబాటులో ఉంచాలని డి ఆర్ డి ఓ రఘువరన్ అన్నారు, శనివారం మల్యాల మండలం కేంద్రం తో పాటురామన్నపేట గ్రామంలో కాంటూరు ఖాందగాల పనులను ఆయన పరిశీలించారు, ఈ సందర్భంగా కూలీల హాజరు జాబ్ కార్డులను అప్డేట్ తో పాటు చేపడుతున్న పనులను పరిశీలన జరిపారు, అనంతరం ఉపాధి కూలీలతో ఆయన మాట్లాడారు, కార్యక్రమంలో ఎంపీడీవో స్వాతి ఏ పి ఓ శ్రీనివాస్ తో పాటు పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు

# ఆలయ నిర్మాణానికి విరాళం

**రామడుగు ప్రభాతవార్త,** మండల పరిధిలోని వెలిచాల అనుబంధ గ్రామమైన గుడ్డెలు గులపల్లిలో స్వయంభు గా వెలసిన నీలా కాండేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి విరాళాన్ని అందించి భక్తిని చాటుకున్నారు ఈ మేరకు సామాజిక వేత్త తూడి లచ్చన్న 20000 నగదును ఆలయ కమిటీ నిర్వాహ కులకు ఆలయ నిర్మాణం కోసం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు టి ఎల్ యువసేన సభ్యులుపాల్గొన్నారు



# శివ కల్యాణానికి ముస్తాబయిన రాజన్న ఆలయం

**- నేటి నుంచి 20 వరకు ఉత్సవాలు**

**- 17న కల్యాణం**

వేములవాడ, ప్రభాతవార్త.

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శివ కల్యాణానికి ముస్తాబయింది. ఆలయం ముందు యాగశాల సిద్ధమయింది. నేటి నుంచి 20 వరకు జరిగే ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. 3 రోజుల పాటు డోలోత్సవాలు నిర్వహిస్తారు. 17వ తేదీ సోమవారం రాజన్న లగ్గం జరుగుతుంది. కల్యాణానికి లక్ష మంది భక్తులు భారీగా తరలి వచ్చే అవకాశం ఉంది. 19వ తేదీ బుధవారం స్వామి వారి రథోత్సవం జరుపుతారు. శివ కల్యాణ ఉత్సవాలు జరిగే ఐదు రోజులు ఆలయంలో నిత్య కల్యాణం, లింగార్చన, సత్యనారాయణ స్వామి వ్రతాలు, అభిషేకాలు, అన్న పూజలను నిలిపివేశారు. శివ కల్యాణానికి ఒక రోజు ముందు ఆదివారం రాత్రి 11గంటల వరకు కోడె మొక్కులకు అనుమతిస్తారు.

**శివ కల్యాణానికి ప్రత్యేకత...**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో జరిగే శివ కల్యాణంకు ప్రత్యేకత ఉంది. దేశంలోని అన్ని శైవ క్షేత్రాలలో మహాశివ రాత్రి రోజున శివుడి కల్యాణం జరుపుతారు. వేములవాడ రాజన్న ఆలయంలో మాత్రం మహాశివరాత్రితర్వాత శివుని కల్యాణం నిర్వహించడం అనాదిగా వస్తున్న ఆనవాయితీ ఉంది. ఆలయంలో వైదిక స్మార్త ఆగమనాన్ని అనుసరించి పూజలు చేస్తుంటారు. మహాశివరాత్రి రోజున శివుడి పుట్టిన రోజుగా భావించడంతో ఆ రోజు కల్యాణం నిర్వహించరు. శివరాత్రి తరువాత కామ దహనం అనంతరం శివ కల్యాణ వేడుకలను నిర్వహిస్తారు. ఆది దేవుడైన శివుడు తపస్సులో ఉంటే సృష్టి జరగదన్న భావనతో దేవతలు ఆయనకు కోరికలు కలగాలని మన్మధ బాణం సంధిస్తారు. శివుడి ఆగ్రహంతో మన్మధుడు భస్మం అవుతాడు. మన్మధ బాణం కోరికలతో శివుడు పార్వతిని పెళ్లి చేసుకుంటాడని శివపురాణంలో ఉన్నట్లుగా అర్చకులు చెబుతున్నారు. కథను అనుసరించే రాజన్న ఆలయంలో శివ కల్యాణ వేడుకలు జరుగు తాయని ఆలయ అర్చకులు పేర్కొంటున్నారు.

# వేములవాడ వార్త

## ఈవో ఆకస్మిక తనిఖీలు

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ పరిసరాల్లో ఉన్న కొబ్బరికాయలు కొట్టే స్థలాలను, బెల్లం దుకాణాన్ని ఈవో వినోద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. భక్తుల పట్ల మర్యాదపూర్వకంగా మెదలాలని సూచించారు. బెల్లం నాణ్యతతోపాటు బెల్లం దుకాణం, కొబ్బరికాయ కొట్టే స్థలాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరూ ఆలయ ప్రతిష్ట పెంచే విధంగా పని చేయాలని అన్నారు. వారి వెంట ఏఈఓలు శ్రావణ్ కుమార్, బ్రహ్మన్నగారి శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ కూరగాయల శ్రీనివాస్, ఆలయ సిబ్బంది ఉన్నారు.

# పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలి

కొనరావుపేట, ప్రభాతవార్త.



గత రెండున్నర సంవత్సరాలుగా ట్రెజరీల్లో ఆమోదం పొంది ఇ కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి డిమాండ్ చేశారు. శనివారం మధ్యాహ్నం పర్కాల రవీందర్ అధ్యక్షతన టిఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండేళ్లుగా సెలవు జీతాలు, సప్లమెంటరీ వేతనాలు, మెడికల్ బిల్లులు, జిపిఎఫ్, పెన్షన్, టిఎస్ జిఎల్ఐ తదితర బిల్లులు విడుదల కాకపోవడంతో ఉద్యోగులు, గత సంవత్సరం మార్చి నుంచి రిటైర్డు అయిన ఉద్యోగులకు గ్రాట్యూటీ, కమ్యూటేషన్ మొత్తాలను చెల్లించకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. జివో 317ను సవరించి, బాధితులందరికీ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ రద్దు చేయాలని, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలని, అన్ని జిల్లాలకు డిఈఓ, మండలాలకు ఎంఈఓ పోస్టులను మంజూరు చేసి, రెగ్యూలర్ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి గోల్కొండ శ్రీధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి జంగిటి రాజు, సీనియర్ నాయకులు పాకాల శంకర్ గౌడ్, ఉపాధ్యక్షుడు జి.మహేందర్ రావు, కోశాధికారి అంబటి రమేష్, జిల్లా కార్యదర్శి పొలాస మల్లేశం, వి.మధుసూదన్ తదితరులున్నారు.

## విద్యార్థులకు పెన్నులు, ప్యాడ్స్ పంపిణీ

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలం నిమ్మపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు చేయూత ఫౌండేషన్ ఫౌండర్ బానోత్ నరేష్ నాయక్ బృందం ఆధ్వర్యంలో సామాజిక కార్యకర్త గూడూరి నరహరి సహకారంతో పరీక్ష ప్యాడ్స్, పెన్నులను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా త్వరలో పరీక్షలు రాయనున్న పదవ తరగతి విద్యార్థులకు వారు ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇస్లావత్ రాజు నాయక్, శ్రీనివాస్, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

**వేములవాడ రూరల్**

**బిజెపి అధ్యక్షులు పరమేష్**

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ఆధ్వర్యంలో ఆదివారం జరిగే జిల్లా బిజెపి కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనాన్ని బిజెపి కార్యకర్తలు నాయకులు విజయవంతం చేయాలని వేములవాడ రూరల్ బిజెపి అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ కోరారు శనివారం ఆయన వేములవాడలో మాట్లాడుతూ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పాల్గొనే కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన సన్నాహక సమావేశంలో పరమేష్ మాట్లాడుతూ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నికైన సందర్భంగా జరిగే కార్యకర్తల సమ్మేళనానికి వేములవాడ రూరల్ మండలం నుండి అధిక సంఖ్యలో కార్యకర్తలు నాయకులు హాజరుకావాలని కోరారు వస్తున్న సందర్భంగా ఈరోజు వేములవాడ రూరల్ మండల అధ్యక్షులు బూరుపల్లి పరమేష్ గారి ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సభ్యులు,పార్టీ సీనియర్ నాయకులు మరియు భూత్ అధ్యక్షులతో సన్నాహక సమావేశం



నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూరల్ మండలం నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలి రావాల్సిందిగా పిలుపునిచ్చారు

## ప్యాడ్స్, పెన్నులు పంపిణీ చేసిన మాజీ సర్పంచ్

కొనరావుపేట, ప్రభాతవార్త.




కొనరావుపేట మండలంలోని సుద్దాల, కనగర్తి, నాగారం, బావుసాయిపేట గ్రామాల్లోని జడ్పిహెచ్‌ఎస్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు బావుసాయిపేట మాజీ సర్పంచ్ కెంద గంగాధర్ పరీక్షల ప్యాడ్లు, పెన్నులను అందజేశారు. ఈ నెల 21న పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు ఈ సందర్భంగా ఆయన ఆల్ ది బెస్ట్ చెప్పారు. పరీక్షలు బాగా రాసి, మంచి జిపిఎ సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఉన్నారు.

# లింగంపేట ప్రాథమిక పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్

చందుర్తి,మార్చ్ 13: ప్రభాత వార్త:



ఏక్ భారత్,శ్రేష్ఠ భారత్ కార్యక్రమంలో భాగంగా శనివారం చందుర్తి మండలం లింగంపెట ప్రాథమిక పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాఠశాల లోని విద్యార్థినిలు తెలంగాణ, హర్యానా సంస్కృతిసాంప్రదాయాలు ప్రతిబింబించేలా ప్రత్యేక వస్త్ర ధరలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వివిధ రకాల వంటకాలు తయారుచేసి స్టాళ్లలో ప్రదర్శించగా ప్రధానోపాధ్యాయురాలు ఉమారాణి విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు బాల్య దశ నుంచే పలు రాష్ట్రాల సంస్కృతి సాంప్రదాయాలపై అవగాహన కలగడమే కాకుండా దేశవ్యాప్తంగా వివిధ రకాల సంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థులకు చేరువే విధంగా కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ జయశీల ఉపాధ్యాయులు జనార్ధన్, తిరుపతి,సుధారాణి,లావణ్య, స్వరూపరాణి.లింగయ్య సంజీవ్, గణేష్ ,తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## యువ చైతన్య దీపం ఫౌండేషన్‌లో సభ్యత్వాలు

కొనరావుపేట, ప్రభాతవార్త.

యువ చైతన్య దీపం ఫౌండేషన్ వేములవాడ నియోజక వర్గ అధ్యక్షులు కాసర్ల భాస్కర్, కొనరావుపేట మండల అధ్యక్షులు జింక శ్రీనివాస్‌ల సమక్షంలో మండలంలోని వటిమల్ల గ్రామంలో యువకులకు సభ్యత్వాలు ఇచ్చారు. ఈ సందర్భంగా మండల ప్రచార కార్యదర్శిగా వట్టిమల్లకు చెందిన కామిండ్ల శరత్‌ను నియమించారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు శేఖర్ సేనాపతి, ఫౌండేషన్ ఇన్‌ఛార్జి ఎండి.యాసిన్ తదితరులున్నారు.

# పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

చందుర్తి, మార్చి 15: ప్రభాతవార్త:

పదవ తరగతి ఫలితాల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని నర్సింగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జితేందర్ అన్నారు.చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు పెరుక రంజిత్ అనే యువకుడు శనివారం ఉచితంగా పరీక్ష పాడ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెరుక గంగరాజు,చింతకుంట గంగాధర్, శ్రీనివాస్, ఒరగంటి పర్శ రాములు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొ న్నారు.



# కోటి రూపాయలతో 7 వ వార్డులో అభివృద్ధి పనులు

మంథని ప్రభాతవార్త:



మంథని మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డుల్లో అభివృద్ధి పనులకు గాను ఐటీ మంత్రి శ్రీధర్ బాబు రూ .13 కోట్లు మంజూరు చేయగా 7వ వార్డు లో రూ. 1 కోటి తో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని మంథని మాజీ ఉపసర్పంచ్ ఇనుముల సతీష్ తెలిపారు. శనివారం 7వ వార్డులో జరుగుతున్న పలు అభివృద్ధి పనుల్లో ఆయన కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీ యు ఎఫ్ ఐ డి సి నిధులల్లో భాగంగా 7వ వార్డు అభివృద్ధికి గాను 1కోటి రూపాయల నిధులతో గత 3నెలలుగా వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైన్లు మరియు సి. సి. రోడ్లు పూర్తి కావడం జరిగిందన్నారు. వార్డులో కొంత బ్యాలెన్స్ వర్క్ మిగిలి ఉండగా, అక్కడి నాలుగు చిన్న సందుల్లో ఉన్న పనుల కోసం అక్కడి ప్రజల కోరిక మేరకు మంత్రి శ్రీధర్ బాబు ,శ్రీను బాబు మిగిలిపోయిన పనుల కోసం సూచన చేయగా పనులు ప్రారంభించినట్లు అని తెలిపారు. మిగిలిపోయిన పనుల్లో భాగంగా వార్డులోని జంబోజు వెంకటేశ్వర్లు ఇంటి నుండి నూతి చంద్రమోళి ఇంటి వరకు, అందే సాగర్ ఇంటి వద్ద నుండి మెయిన్ రోడ్డు వరకు, బుక్క కవిత ఇంటి నుండి మెయిన్ రోడ్డు వరకు, వడ్ల బుచ్చన్న ఇంటి నుండి మెయిన్ రోడ్డు వరకు సి. సి. రోడ్డు నిర్మాణం మరియు అండర్ గ్రౌండ్ డ్రైన్లు పనుల నిర్మాణ పనులు మొదలు కావడం జరిగిందన్నారు. 7వ వార్డు లోని పలు అభివృద్ధి పనుల కోసం ఒక కోటి రూపాయల నిధులను మంజూరు చేసి పనులను త్వరితగతిన పూర్తి చేపించి, నేడు మిగిలిపోయిన నాలుగు చిన్న గల్లీల్లో కూడా పనులు మెదలు అయిన సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు, శ్రీను బాబు లకు అయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు జంబోజు సమ్మయ్య మండల మొగిలి,జంబోజు వెంకటేశ్వర్లు, జంబోజు రమేష్, అందే బాపు, నూతి చంద్రమోళి, బుచ్చన్న, సురేష్, భాస్కర్,వార్డు యువత నూతి సతీష్,, మియ్యాపురం సతీష్,,మిట్ట అచ్యుత్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మూడు నెలలుగా జీతాలు అందక ఫీల్డ్ అసిస్టెంట్లు అవస్థలు

రాయికల్ ప్రభాతవార్త:



మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది.గత మూడు నెలల నుండి జీతాలు అందకపోవడంతో ముప్పుతిప్పలు పడుతూ... శనివారం రాయికల్ మండల కేంద్రంలో ఉపాధిహామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు గడపగడప తిరుగుతూ బిక్షాటన చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.గత మూడు నెలలుగా జీతాలు లేక కుటుంబాలను పోషించలేక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, నిత్యం గ్రామాలలో కూలీలకు పనులపై అవగాహన కల్పిస్తూ పని ప్రదేశంలో కూలీలకు కొలతలు ఇస్తూ మస్టర్లలో పనులకు హాజరైన కూలీల హాజరు వేస్తూ,ఆన్లైన్ లో హాజరు పంపిస్తున్నామని,అయినా మమ్మల్ని పట్టించుకునే నాధుడే లేరని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.అన్ని వర్గాలకు సంబంధించిన ఉద్యోగు లకు మొదటి తారీకున జీతాలు ఇస్తున్న ప్రభుత్వం నిత్యం గ్రామాలలో కూలీలకు పనులు కల్పిస్తూ కూలీల ఆర్థికాభివృద్ధికి దోహదపడుతున్న తమకు ఎందుకు జీతాలు నెలనెలా ఇవ్వడం లేదని మనోవేదన చెందుతున్నారు.ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కొందరు ఉద్యోగులకు జీతాలు ఇచ్చి ఫీల్డ్ అసిస్టెంట్లకు జీతాలు ఎందుకు ఇవ్వడంలేదని ప్రశ్నిస్తున్నారు.నెలనెలా జీతాలు ఇవ్వకపోవడం వల్ల పిల్లల బడి ఫీజులు చెల్లించక,నిత్యవసర సరుకులు కొనుగోలు చేయడానికి డబ్బులు లేక ఇల్లు గడవటం కూడా చాలా కష్టంగా ఉందని,ప్రభుత్వం మా పరిస్థితిని గమనించి తొందరగా జీతాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఉపాధిహామీ పథకంలో అతి తక్కువ వేతనాలతో విధులు నిర్వహిస్తున్న తమకు అసెంబ్లీ ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో పొందపరిచిన విధంగా పే స్కేల్ అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించి తమను ఆదుకోవాలని,పెండింగ్ లో ఉన్న జీతాలు తొందరగా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ అసోసియేషన్ మండల అధ్యక్షులు భూక్య తిరుపతి,కనికరపు లక్ష్మణ్, మహమ్మద్ నషీర్,మామిడిపెల్లి మహేష్, నర్సయ్య, మల్లేశం,లక్ష్మణ్, ఇందూరి తిరుపతి,శ్రీనివాస్, తిరుపతి,రాజేందర్, శ్రీనివాస్,తిరుపతి తదిత రులు పాల్గొన్నారు.

## ఐకెపి సీసీ మృతి పట్ల సంతాపం తెలిపిన ఓదెల బృందం

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలోని ఐకీపీ భవనంలో పాలకుర్తి మండల ఐకెపి సెర్ఫ్ సి సి మెరుగు కుమార్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం పట్ల ఓదెల ఐకెపి బృందం తీవ్ర దిగ్భ్రాందిని వ్యక్తం చేశారు. శనివారం విధులకు హాజరైన కుమార్ విధులు నిర్వహించడానికి వెళ్తున్న తరుణంలో బ్రాహ్మణపల్లి చౌరస్తాలో రోడ్డు ప్రమాదానికి గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానిక ఐకెపి సిబ్బంది తెలిపారు. ఈ సంఘటనతో ఆవేదన గురైన స్థానిక సెర్ఫ్ బృందం మృతి చెందిన మేరగు కుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మోనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు ఏపిఎం లతా మంగేశ్వరి, సీసీలు శ్రీనివాస్, మల్లయ్య, కొమరయ్య, విజయ, రాజకుమారి,సిబ్బంది పవన్ కుమార్, భవాని, రాము తదితరులు ఓదెల ఐకెపి కార్యాలయంలో కుమార్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పాలకుర్తి ఐకేపి సీసీ మెరుగు కుమార్ అంతక్రియలు శనివారం సాయంత్రం అయన స్వగ్రామమైన రామగుండం మండలం పెద్దంపేటలో జరగగా ఓదెల ఐకేపి బృందం తరలి వెళ్లారు.

## వైభవంగా వసంతోత్సవ వేడుకలు

మంథని ప్రభాతవార్త:



వైభవంగా వసంతోత్సవ వేడుకలు హోలీ పండుగ సందర్భంగా స్థానిక శ్రీలేశ్వరసిద్దేశ్వర దేవాలయంలో స్వామిఅమ్మ వార్లకు శుక్రవారం రాత్రి ఘనంగా వసంతోత్సవము నిర్వహించారు. వేదపండితులు మారుపాక ప్రశాంత్ శర్మ, నల్గొండ గోపాల్ ల ఆధ్వర్యంలో లోకే సుధాకర్ రావుసతీదేవి దంపతులు వేదోక్తంగా పూజ, వసంత ఉత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద ప్రసాదాల వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలు లోకే సుధాకర్ రావు, లోకే మనోహర్ రావు, శ్రీధర్ రావు, భక్తులు రావికంటి మనోహర్, అవధానుల శ్రీనివాస్, కొత్త శ్రీనివాస్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ కార్యక్రమాన్ని నిరక్ష్యం చేస్తే సహించేది లేదు

ప్రభాతవార్త ఎలిగేడు:

గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను నిరక్ష ్యం చేస్తే సహించేది లేదని పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య అన్నారు శనివారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న ప్రత్యేక పారిశుద్ధ కార్యక్రమాలను సుల్తాన్పూర్ ముప్పిరితోట దూళికట్ట గ్రామాలను ఆకస్మికంగా పర్యటించి పారిశుద్ధ పనులను పరిశీలించారు చిత్త సేకరణ చేసి డంపింగ్ యార్డులకు తరలించి కాంపోస్టు ఎరువులు తయారు చేయాలని సూచించారు కాంపోస్ట్ ఎరువుల తయారిలను పరిశీలించారు వేసవిలో నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు గ్రామాల్లో ఇంటి నల్ల బిల్లులను 100 వసూలు చేసి ఆన్లైన్ చేయాలని సూచించారు ఎల్లారీస్ పేమెంట్లను పూర్తి చేయాలన్నారు. వీరి వెంట ఎంపీ ఓ అరీఫ్ హుస్సేన్ పంచాయతీ కార్యదర్శులు శ్రావణ్ కుమార్ పున్నమయ్య జూనియర్ పంచాయతీ అధికారి శిరీష లతోపాటు పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు

మంథని వార్త

## ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేయాలి

బిజెపి నాయకులు కొండు లక్ష్మణ్

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలంలో ఆధార్ కేంద్రాలు అందుబాటులో లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రామగిరి మండల బిజెపి అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ అన్నారు. త్వరగా ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని రామగిరి మండల తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభా దృష్ట్యా సుమారు 40,000 మంది జనాభా కలిగిన అతి పెద్ద మండలం రామగిరి అన్నారు.జనాభా ప్రతిపాదికన రామగిరి మండలంలో మూడు లేదా నాలుగు ఆధార్ కేంద్రాలు అందుబాటులో ఉండాలి కానీ ఇక్కడ ఒక్క ఆధార్ కేంద్రం కూడా అందుబాటులో లేక ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారని, ఆధార్ కార్డు సవరణల కోసం జిల్లా కేంద్రానికి వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు. చిన్నపిల్లల మరియు ఆడపిల్లల ఆధార్ అప్డేట్ లేకపోవడంతో ఆర్టీసీ బస్సులలో వారి యొక్క ఆధార్ కార్డు అంగీకరించడం లేదన్నారు. దీంతో ప్రజలు ఉచిత బస్సు సౌకర్యం పొందలేకపోతున్నారని అన్నారు.కావున ఇప్పటికైనా ప్రజల ఇబ్బందులను గ్రహించి మండలంలో జనాభాకు సరిపడు ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ తోట్ల రాజు మరియు బిజెపి నాయకులు నాంసాని మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాన్షిరామ్ జయంతి వేడుకలు

తంగళ్ళపల్లి,మార్చి 15, ప్రభాతవార్త:

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో కాన్షిరం జయంతి వేడుకలను ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సవనపల్లి బాలయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలయ్య మాట్లాడుతూ భారతదేశ బహుజన,రాజకీయ వైతాళికుడు కాన్షీరం అని అన్నారు.భారతదేశ రాజకీయాలలో బహుజన రాజ్యస్థాపనకు అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి అని పేర్కొన్నారు.బీసీ లకు మండల కమిషన్ అమలు చేయుటకు ఢిల్లీ జెంతర్మంతర్ వద్ద చేసిన దీక్ష ఫలితమే ఈనాటి బీసీ ల రిజర్వేషన్లు అని తెలిపారు.బహుజన రాజ్య స్థాపనకు ఎమ్మార్పీఎస్ మండల కమిటీ అహర్నిశలు పోరాడుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మల్యాల లక్ష్మణ్,చేదల రాకేష్,మునిగే శంకర్,సగ్గుపట్ల నరేష్,అక్కేనపల్లి కృష్ణభగవాన్,ఎడ్ల రవి,కోలాపురం సురేష్,మల్లరపు నరేష్,ఎడ్ల అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామి ఆలయ నిర్మాణానికి విరాళం

చందుర్తి మార్చి 15 ప్రభాతవార్త:



చందుర్తి మండల కేంద్రంలో నిర్మాణమవుతున్న శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ నిర్మాణానికి మండల కేంద్రానికి చెందిన పురగిరి క్షత్రియ పెరుక సంఘం సభ్యులు శనివారం 50 వేల పదహారు రూపాయలను విరాళంగా అందజేశారు, అలాగే మున్నూరు కాపు సంఘ సభ్యులు 15 వేల రూపాయలను విరాళంగా అందజేశారు,ఈ కార్యక్రమంలో నాయకులు గుగ్గిళ్ల గంగాధర్ గౌడ్, పులి నారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వేణు గోపాల స్వామి రథోత్సవం

## ఆకట్టుకున్న ఎడ్లబండ్ల పోటీలు

ఎండపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని గుల్లకోట గ్రామంలోని శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రథోత్సవం శనివారం అంగ రంగ వైభవంగా భక్తుల కోలాహలం మధ్య ఘనంగా జరిగింది. రథోత్సవంలో భాగంగా ఉదయం స్వామివారి మేలుకొలుపు, నిత్యఆరాధన, వ్రతహోమం, వ్రత బలిహరణ కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం రథోత్సవ కార్యక్రమాన్ని గ్రామంలో నిర్వహించారు. వేణు గోపాల స్వామి స్వామి గోవిందా, గోవిందా అంటూ భక్తుల నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారు మ్రోగింది, ప్రముఖ వేద పండితులు, ఆలయ ప్రధాన అర్చకులు ఆరుట్ల రంగాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు భక్తులు రథం వెంటనడిచారు. దీనికి ముందు వేణు గోపాల స్వామి బ్రహ్మోత్సవాల్లో బాగంగా ప్రతి ఏటా దాతల సహకారముతో నిర్వహించే ఎడ్లబండ్ల పోటీలు మధ్యాహ్నా కాలంలో నిర్వాహకులు ప్రారంభించారు, గత 5 రోజులుగా జరుగుతున్న బ్రహ్మోత్సవాలకు ఆలయ కమిటీ ఛైర్మన్, సాన మారుతి, సభ్యులు భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు, బ్రహ్మోత్సవాల్లో భాగంగా జాతరకు విచ్చేసిన భక్తులకు, కీర్తి శేషులు సాన లక్ష్మమ్మ, గోపయ్య జ్ఞాపకార్థం, వారి కుమారుడు సాన యాదిరెడ్డి, దంపతులు అన్న సంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేశారు, అలాగే జనం కోసం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు దివంగత లింగంపల్లి చందు(ఉపాధ్యాయులు) స్మారకార్థం, పొనగంటి నవీన్ కుమార్ తహశీల్దార్, జెఎసి మిత్రులు సౌజన్యంతో భక్తులకు ఉచితంగా చల్లని మజ్జిగ అందజేశారు, అనంతరం సాయంకాలం సమయంలో ఎడ్లబండ్ల పోటీల విజేతలకు ఆలయ కమిటీ ఛైర్మన్ , దాతలు, చేతుల మీదుగా బహుమతులు అందజేశారు, ఎడ్లబండ్ల పోటీల మొదటి బహుమతి విజేతకు నేరెళ్ల నరేష్ గౌడ్ వేనుగుమట్ల 2.5 గ్రాముల బంగారం, దాత పద్మశాలి యూత్ గుల్లకోట, రెండవ బహుమతి విజేతకు, దొనకొండ సుధీర్ శకల్ల, 10, తులాల వెండి, దాతలు వేణుగోపాలస్వామి కమిటీ గుల్లకోట, తృతీయ బహుమతి విజేతకు, మాదాసు గాయత్రి చర్లపల్లి, 5 తులాల వెండి దాత కీర్తిశేషులు దావుల లింగయ్య జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు గుల్లకోట వారు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అలయ కమిటీ చైర్మన్ సాన మారుతి సభ్యులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామస్థులు, యువత, భక్తులు పాల్గొన్నారు.

## ప్రాథమిక విద్య బలోపేతానికి ఏఐ పాఠాలు

బుగ్గారం ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం మద్దునూరు ప్రభుత్వ ప్రధామిక పాఠశాలలో ప్రాథమిక విద్య బలోపేతా నికి ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ( ఏ ఐ) పాఠాలు దోహదం చేస్తాయని మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శనివారం ప్రాథమిక పాఠశాల మద్దునూర్ గ్రామంలో కృత్రిమ మేధ ద్వారా విద్య" పథకంలో భాగంగా ప్రాథమిక విద్య చదువుతున్న విద్యార్థులకు కంప్యూటర్ ద్వారా విద్య బోధన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 3,4,5 తరగతుల విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు మెరుగుపరచుకోవడానికి ఏఐ పాఠాలు ఉపయోగపడ తాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు మధుకర్ రావు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేష్, సి ఆర్ పి పురుషోత్తం, మాజీ సర్పంచ్ బత్తిని తిరుపతి, మధుసూదన్, ఉపాధ్యాయులు రవీంద్రనాథ్, సతీష్ కుమార్ ,కొమరయ్య, సుజాత, శంకరయ్య, లలిత, సాయన్న, పాల్గొన్నారు.

## ప్రభుత్వ భవనాల పనులను జడ్పీ సీఈవో గౌతం రెడ్డి పర్యవేక్షణ

బుగ్గారం ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో నూతన మండల ఆఫీసు, రెవెన్యూ ఆఫీస్ ల భవనం నిర్మాణ పనుల నూ పర్యవేక్షి ంచిన జడ్పీ సీఈవో కె గౌతం రెడ్డి కొత్త భవన నిర్మాణం తొందరా గా పూర్తి చేయాలని సూచించారు గ్రామ పంచాయతీ కార్యాలయం బుగ్గారం నూ సందర్శించి ఇంటి పన్నులు వంద శాతం పూర్తిచేయాలని సూచించారు గ్రామ పంచాయతీ రికార్డులు పరిశీలించారు గ్రామ లో వాటర్ సమస్య రాకుండా చూడాలని పారిశుధ్యం పనులు సక్రమంగా జరగాలని అదేశించారుఇట్టి కార్యక్రమంలో ఎంపీడీవో అఫ్జల్ మియ ఏఈఈ మహేందర్ గారు పంచాయితీ కార్యదర్శి ఎంఏ అక్బర్ పాల్గొన్నారు.

## దాదాసాహెబ్ కాన్షిరాం జయంతి వేడుకలు

బుగ్గారం ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో దాదాసాహెబ్ కాన్సిరాం గారి 91వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహనీయుడు కాన్సిరాం గారి చిత్రపటానికి అంబేద్కర్ సంఘం నాయకులు దూడ లక్ష్మణ్ , పోషరాజ్ పూలమాల వేసి , కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు, తదనంతరం బహుజన నాయకులు దూడ తిరుపతి మాట్లాడుతూ పీడిత ప్రజలైన బీసీ ఎస్సీ ఎస్టీ లు రాజ్యాధికారనికి వచ్చినప్పుడు మాత్రమే బడుగు బలహీన వర్గాల బ్రతుకులలో మార్పు వస్తుంది.. అందుకోసం సబ్బండ కులాలను చైతన్య పరుస్తూ.. త్వరలో బహుజన రాజ్యాన్ని సాధించి , కాన్సిరాం కన్నా కలలు స్వరాజ్యాన్ని సాధిద్దామని వాగ్దానం చేశారు కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల నాయకులు దూడ లక్ష్మణ్, డి.పోషరాజు, నక్క చంద్రమోళి, నక్క రాజేందర్, అభిషేక్, వెంకటేష్, చందు, రవితేజ, అనిల్ , అంజి , పోచయ్య, రామన్న తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి స్పీకర్ ప్రసాద్, మంత్రుల చిత్రపటానికి పాలాభిషేకం

సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త:

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి స్పీకర్ ప్రసాద్ చిత్రపటానికి అంబేద్కర్ చౌరస్తాలో శనివారం పాలాభిషేకం నిర్వహించారు . ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాలలో బిఆర్ఎస్ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు సస్పెండ్ చేస్తే బిఆర్ఎస్ నాయకులు ప్రజా ప్రభుత్వం పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. గత పది సంవత్సరాలు బి.ఆర్.ఎస్ ప్రభుత్వ పాలనలో కారణం లేకుండానే ప్రతిపక్ష నాయకులను సస్పెండ్ చేసిన ఘనత వారికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు సంగీతం శ్రీనివాస్, రంగ కిషన్, బ్లాక్ అధ్యక్షుడు సూర్య దేవరాజ్, కత్తెర దేవదాస్, గోనె ఎల్లప్ప, ఎల్లే లక్షీ ్మనారాయణ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొ న్నారు.






## ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

### చెన్న కుమార స్వామి డిమాండ్

ఎండపల్లి ప్రభాతవార్త:



తెలంగాణ ప్రభుత్వం ఏబీసీడీ వర్గీకరణకు చట్ట బద్దత కల్పించాలని ఉమ్మడి వెల్గటూర్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చెన్న కుమారస్వామి డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ ఆదేశాల మేరకు ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి వెల్గటూర్ అధ్యక్షులు చెన్న కుమారస్వామి ఆధ్వర్యంలో మండలంలోని రాజారాంపల్లిలో రిలే నిరాహారదీక్షలు చేపట్టారు, ఏబీసీడీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని అంతవరకు ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగ పరీక్షల ఫలితాలను, ప్రక్రియను నిలిపివేయాలని ఉమ్మడి వెల్గటూర్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు చెన్న కుమారస్వామి డిమండ్ చేశారు, ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి మోకేనపల్లి సతీష్, ముంజంపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు భూమయ్య, గోడిశేలపేట గ్రామ ప్రధానకార్యదర్శి అరికిళ్ల శంకర్, గోడిశేల రమేష్, కాంపెల్లి వెంకటేష్, బరిగేల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నంది మేడారం పిహెచ్‌సీలో న్యూట్రిషన్ కిట్లు పంపిణీ

ధర్మారం ప్రభాతవార్త:



ధర్మారం మండలంలో ఈరోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నంది మేడారం నందు టీబీ పాజిటివ్ గా వచ్చిన పేషెంట్లకు న్యూట్రిషన్ కిట్లు అందించడం జరిగింది. ధర్మారం మండలంలో నుండి వివిధ గ్రామాలలో మొత్తం 41 మంది పేషెంట్లకు గాను ఈకిట్లు రావడం జరిగింది. టీబీ ముక్తభారత్ మరియు టీబి నిక్షయ్ పోషణ అభియాన్ కార్యక్రమం క్రింద ఈ న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేయడం జరిగినది. ఈ కిట్లను, డాక్టర్ అనుదీప్ మెడికల్ ఆఫీసర్, మరియు డాక్టర్ సుస్మిత మెడికల్ ఆఫీసర్, పీహెచ్సీ నంది మేడారం నందు పేషంట్లకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, నరసింహారెడ్డి హెచ్.ఇ. ఓ, విజయ లలిత పిహెచ్ఎన్, జయ సూపర్వైజర్, జీవరాని సూపర్వైజర్, దామోదర్ రెడ్డి హెల్త్ అసిస్టెంట్, కృష్ణ ఫార్మసిస్ట్, మల్లేశం ఆఫీస్ సబార్డినేట్, మిగతా సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన అధ్యాపకుల రాకతో ప్రభుత్వ కళాశాలలు బలోపేతం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ నూతన జెఎల్ ల నియామకాలు చేపట్టడం తో ప్రభుత్వ కళాశాలల మరింత బలోపేతం అయ్యాయని తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ 475 జగిత్యాల జిల్లా కమిటీ అధ్యక్షుడు కొట్టాల తిరుపతిరెడ్డి అన్నారు. స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఇంగ్లీష్ లెక్చరర్లు జె. సాయిశిల్ప, సిహెచ్. రాగలహరి, బోటనీ లెక్చరర్ అయేషా పాతిమా, ఉర్దూ లెక్చరర్ జమీల్ అహ్మద్, ఉర్దూమీడియం బోటనీ లెక్చరర్ అయేషా పాతిమా, సివిక్స్ లెక్చరర్ అతియా పాతిమా, ఎస్కెఎన్ఆర్ బాయ్స్ జూనియర్ కాలేజ్ లో బాధ్యతలు చేపట్టిన ఎకనామిక్స్ లెక్చరర్ జె. శ్రీనివాస్, మ్యాథ్స్ లెక్చరర్ డి. అనీష్, ఫిజిక్స్ లెక్చరర్ ఎండి అబ్దుల్ సలాం లకు బాలికల కళాశాల ప్రిన్సిపాల్ ఆలియా మక్సూద్, అధ్యాపకుల చేతులమీదుగా గ్రీన్ పెన్ లు బహుకరించి, స్వాగతించారు.

# కన్నుల పండుగగా వెంకటేశ్వర స్వామి రథోత్సవం

**-వెంకటేశ్వర స్వామి దర్శించుకున్న**
**కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్**
**-గోవింద నామస్మరణతో మారుమోగిన ఆలయ ప్రాంగణం**
**భారీగా తరలివచ్చిన భక్త జన సందోహం**

గంగాధర ప్రభాతవార్త:



గంగాధర మండలం ఘర్షకుర్తి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రోజున స్వామి వారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది మండలంలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి రథోత్సవాన్ని తిలకించారు బ్రహ్మశ్రీ యాదగిరి ఆచార్యులు వారి పర్యవేక్షణలో రథోత్సవం ఆలయ పుర విధుల్లో తిరుగుతూ గోవిందా గోవిందా నామస్మరణంతో కోలాటం పాటలతో ఒగ్గు కళాకారుల.ను త్యాలతో స్వామివారి రథోత్సవం ఎంతో వైభవంగా జరిగింది . పూర్ణాహుతి చక్రస్నానం నిర్వహించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ప్రజలు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు ఆలయ కమిటీ చైర్మన్ కే శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ గర్షకుర్తి గ్రామంలోని శ్రీ స్వయంభు వెలసిన వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రోజున స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అలాగే రాష్ట్రంలోని ప్రజలు సుభిక్షంగా ఉండాలని కరువు కాటకాలు లేకుండా ఉండాలని స్వామివారిని



మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కే శ్రీనివాసరావు జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి జిల్లా కోశాధికారి వైద్య రామానుజన్ పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు జిల్లా బిజెపి మోర్చా అధ్యక్షుడు దూలం కళ్యాణ్ దళిత దళిత మోర్చా అధికార ప్రతినిధి వినేసాగర్ నియోజకవర్గ కన్వీనర్ పేరుక శ్రావణ్ మండలాధ్యక్షులు ప్రశాంత్ కోలా అశోక్ శక్తి కేంద్రం ఇంచార్జ్ దాసరి ఆంజనేయులు జిల్లా నాయకులు శ్రీపతి చంద్రశేఖర్ బూత్ అధ్యక్షులు కత్తి లక్ష్మణ్ గౌడ్ మరియు నాయకులు ప్రజలు పాల్గొన్నారు

# నిర్దేశిత గడువులోగా అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**
**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులు

ఈ,ఈ డిఈ ఏఈ , అధికారులు అదనపు కలెక్టర్ బి.ఎస్ లత తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఆయా మండల వారిగా గ్రామీణ పంచాయతీ రాజ్ విభాగానికి సంబంధించి పనులు మరియు పీఎంజీఎస్ ఐ పురోగతి ఉన్న పనులు వివరాలు అడిగి తెలుసుకున్నారు.త్వరగా అన్ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు.జిల్లాలోని హెల్త్ సెంటర్స్ ,పీహెచ్ సెంటర్స్ రోడ్డు వర్క్స్ పనులకు మంజూరు చేయడం జరిగిందని, అందుబాటులో ఉన్న నిధులను వినియోగించుకుంటూ మార్చి లోపు హెల్త్ సెంటర్స్ ,పీహెచ్ సెంటర్స్ పూర్తి చేయాలని అన్నారు.ఎన్ఆర్ఈజీ వర్క్స్ పనులను సంపూర్ణంగా వినియోగించుకోవాలని సూచించారు.మండలంలో ప్రోగ్రెస్ లో ఉన్న ప్రారంభ దశలో ఉన్న పనులను ఏప్రిల్ లోపు పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఉపాధి హామీ కింద మంజూరు చేసిన సి సి రోడ్డు నిర్మాణ పనులను మార్చి నెల చివరి లోపు పూర్తి చేసి బిల్లులు సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో , అదనపు కలెక్టర్ బి ఎస్ లత, డి ఆర్ డి ఓ రఘు వరుణ్, డిపిఓ , మధన్ మోహన్, డి ఈ, ఈ ఈ ఈ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మంచి ఫలితాలు సాధించాలి

**కలెక్టర్ పమేలా సత్పతి**
**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:**

విషయాన్ని అర్థం చేసుకొని అవగాహన పెంచుకొని మంచి ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి విద్యార్థులకు సూచించారు.రాష్ట్రీయ బాల స్వాస్తియ కార్యక్రమం ద్వారా అలుగునూరులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభ కేంద్రంలో చదువుతున్న విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. దృష్టిలోపం ఉన్న 72 మంది విద్యార్థులను గుర్తించి వారికి కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. అలుగునూరులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభ కేంద్రంలో



శనివారం నిర్వహించిన ఈ కళ్ళజోళ్ళ పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు. విద్యార్థులకు కళ్ళజోళ్ళు పంపిణీ చేసిన అనంతరం మాట్లాడుతూ పట్టుదల, ఏకాగ్రతతో చదవాలని అన్నారు. విద్యతో అనుకున్న లక్ష్యాన్ని నెరవేర్చుకోవచ్చని సూచించారు. పాఠశాలలో అన్ని వసతులు, సౌకర్యాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. సబ్జెక్టు అర్థం కాకపోతే ఉపాధ్యాయులను మళ్లీ మళ్లీ అడగాలని, వారి సేవలు వినియోగించుకోవాలని సూచించారు. ఈ



కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి షాజిత, డిప్యూటీ డిఎంహెచ్ఓ సుజాత, ప్రోగ్రాం ఆఫీసర్ సనా, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# పురోగతి ఉన్న పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలి

**-మార్చి 20 లోపు సిసి రోడ్ల బిల్లులు సమర్పించాలి**
**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



గ్రామీణ పంచాయతీ రాజ్ విభాగానికి సంబంధించి పురోగతి ఉన్న పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం పంచాయతీరాజ్ ఇంజనీరింగ్‌పై సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పంచాయతీరాజ్ శాఖ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను సమ్మర్ సీజన్ వినియోగించుకొని వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలోని హెల్త్ సెంటర్స్ మరమ్మత్తు పనులు, సబ్ సెంటర్ భవనాలు, పాఠశాలల మరమ్మత్తు, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు, రెసిడెన్షియల్ పాఠశాలల ,హస్టల్స్ మరమ్మత్తు పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, అందుబాటులో ఉన్న నిధులను వినియోగించుకుంటూ సమ్మర్ సీజన్ పూర్తయ్యే లోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఉపాధి హామీ కింద మంజూరు చేసిన సిసి రోడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి మార్చి 20లోపు బిల్లులు సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఈఈ పంచాయతీరాజ్ గిరీష్ బాబు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలి

**-అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ టీ.శ్రీనివాసరావు**
గోదావరిఖని, ప్రభాతవార్త:



కోర్టు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ టీ.శ్రీనివాసరావు అన్నారు. ఉద్యోగులు వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈమేరకు శనివారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అదనపు జిల్లా న్యాయ స్థానంలో కోర్ట్ సిబ్బందికి జరిగిన అవగాహన సదస్సు కు ఆయన ముఖ్య అతిథి గా హాజరై మాట్లాడారు. విధులపట్ల నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ..జవాబుదారీతనం గా పనిచేయాలన్నారు. సిబ్బంది సమస్యలుంటే అధికారులకు విన్నవించుకుంటూ పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోర్ట్ ఏఓ శ్రీనివాసరాజు, లేబర్ కోర్ట్ సూపరింటెండెంట్ శ్రీధర్, తిరుపతమ్మతో పాటు ఉద్యోగులు పాల్గొన్నారు.

# జాతరకు వచ్చే భక్తులకు భద్రతాపరమైన ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలి

**భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్**
**కోరుట్ల/ కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:**

కోరుట్ల పోలీస్ స్టేషన్ ని పెద్దాపూర్ గ్రామంలో గల పుణ్యక్షేత్రం మల్లన స్వామి (పెద్దపూర్ జాతర) సందర్భంగా ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉందని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ జాతర ఏర్పాట్లను సమీక్షి ంచి, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలు, పార్కింగ్ సౌకర్యాలు, అత్యవసర సేవలు, పోలీసు బందోబస్తు వంటి అంశాలను పరిశీలించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అదనపు పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భద్రతా ఏర్పాట్లలో భాగంగా సీసీ కెమెరా పర్యవేక్షణ, ప్రత్యేక పోలీస్ బృందాలు, శాంతి భద్రతల పటిష్ట ఏర్పాట్లు చేయాలని సూచించారు. భక్తుల భద్రత, సౌకర్యం కోసం పోలీసులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారు అన్నారు. ప్రతి ఒక్కరు పోలీసుల సూచనలు పాటించి, శాంతి భద్రతలు కాపాడేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనించినా తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మల్లన్న స్వామిని దర్శించుకున్నారు.ఎస్పీ వెంట డిఎస్పి రాములు , సి.ఐ సురేష్ , ఎస్.ఐలు శ్రీకాంత్, శ్యామ్ రాజ్ , నవీన్ తదితరులున్నారు.

